చిట్యాల వరకు సిటీ బస్సులు పొడిగించాలంటూ వినతి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను వెలిమినేడు మండల సాధన సమితి అధ్యక్షుడు పోలగోని శివప్రసాద్ సోమవారం బస్ భవన్ లో కలిశారు. చౌటుప్పల్ వరకు ఉన్న సిటి బస్సు సర్వీసులను చిట్యాల వరకు పొడిగించాలని కోరారు. అదే విధంగా గతంలో వెలిమినేడుకు ఉన్న నైట్ హాల్ట్ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని, నార్కట్ పల్లి డిపోలో బస్సుల సంఖ్య పెంచాలని, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన ఎండీని కోరారు. దీని పై స్పందించిన సజ్జనార్ మహాలక్ష్మీ పథకం వల్ల బస్సుల కొరత ఏర్పడిందని, కొత్త బస్సులు వచ్చాక ఖచ్చితంగా సిటి బస్సు సర్వీసులను చిట్యాల వరకు పొడిగించే అంశాన్ని పరిశీలిస్తామని అన్నారని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తానని తెలిపారని శివప్రసాద్ తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

భవనాలు ప్రజల అవసరాలకు వినియోగించాలి

ఎమ్మెల్యేకు ఎంపీటీసీ బెజ్జం సాయి వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

జాతీయ నాయకుల పేరుతో నిర్మించిన భవనాలు ప్రజల అవసరాలకు వినియోగించాలని ఎంపిటిసిల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన అంబేద్కర్ భవన్, మహాత్మ జ్యోతిరావు పూలే భవన్, సంతు సేవాలాల్ రాగ్యా నాయక్ భవన్, కెసిఆర్ కళాభవనాలను ప్రజల అవసరాలకు వినియోగించుకునే విధంగా ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరలో వాటిని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల అవసరాలకు భవనాలు వినియోగిస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్గొండటౌన్

రైల్వే ఉద్యోగ కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అందుకోసం ఐక్యంగా పోరాడాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. రైల్వే శాఖలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరికీ పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నడికుడి - నల్లగొండ బ్రాంచ్ ల ఆధ్వర్యంలో ఏఐఆర్ యఫ్ పిలుపుమేరకు సోమవారం నల్లగొండ రైల్వే ఆవరణలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని ఆరోపించారు. ప్రైవేటీకరణ విధానాలను అవలంబిస్తూ అంబానీ, ఆదానిలా రైల్వేలను ప్రవేశపెట్టి ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ సెల్ తెలంగాణ ఏపీ ప్రతినిధి సాంబశివరావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న నిరంకుశ విధానాలను మానుకోవాలని వెంటనే పాత పెన్షన్ పథకాన్ని ని పునరుద్ధరించాలని కోరారు కార్మికుల పోరాటాల కు మద్దతు తెలిపారు. ఈ నిరాహార దీక్షలో నల్లగొండ సూపర్వైజర్స్ సాంబశివరావు ,సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నల్గొండ బ్రాంచ్ చైర్మన్ ఎం రామభద్ర రావు, కార్యదర్శి కె వెంకటేష్, ట్రెజరర్ సిహెచ్ ఐలేని నడికుడి బ్రాంచ్ కార్యదర్శి వి ఎస్ సాయికుమార్ అసిస్టెంట్ సెక్రటరీ కే ప్రసాద్ వైస్ చైర్మన్ అబ్రహం కోశాధికారి ఎం శివప్రసాద్,ఆర్ స్వామిరావు, కె భిక్షపతి, వివిధ విభాగాలను ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

దళిత బంధు లబ్దిదారులకు గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళిత బంధు రెండవ ఫేజ్ నల్లగొండ నియోజకవర్గంలోని 1056 మంది దళిత లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చిన వారందరికీ గ్రౌండ్ ప్రక్రియ పూర్తి చేయాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాలరెడ్డి దళిత బంధు సాధన కమిటీ కన్వీనర్ పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ నియోజకవర్గ దళిత బంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఒకరోజు దీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల కనుగుణంగా గ్రామసభలు వార్డు సభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి డిసెంబర్ 7న లక్ష్మీ గార్డెన్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సభ నిర్వహించి ప్రతి ఒక్కరికి ప్రొసీడింగ్ అందజేసినట్టు తెలిపారు. లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల చొప్పున నిధులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ వలన నిలిచిపోయిన ప్రక్రియ వెంటనే ప్రభుత్వం నిధులను విడుదల చేసి గ్రౌండ్ పూర్తి చేసి నిరుపేద దళితులను ఆదుకోవాలని కోరారు. దీక్షలకు మద్దతుగా గొర్రెల, మేకలు,చాపలు మాజీ చైర్మన్ డోదిమెట్ల బాలరాజు యాదవ్ మద్దతు పలికి మాట్లాడడం జరిగింది. ఈ దీక్షల కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు బకరం శ్రీనివాస్ ,అద్దంకి రవీందర్, నాయకులు భువనగిరి దేవేందర్, బకరం వెంకన్న, అభిమన్యు శ్రీనివాస్, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్ ,చింతా సైదులు ,కందుల రమేష్, శ్రీకర్ ,విమలమ్మ, యాదమ్మ ,సర్పంచులు పాల్గొన్నారు.



సహకార సంఘాలను బలోపేతం చేయాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి
- గంజి మురళీధర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ నల్గొండ టౌన్

చేనేత సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించి బలోపేతం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలిపారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ప్రతినిధి బృందం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ ,గౌరవ సలహాదారులు కూరపాటి రమేష్ లతో కలిసి చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడుతూ గత11 ఏండ్లుగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో సహకార వ్యవస్థ నిర్వీర్యమై వస్త్రాల కొనుగోలు లేక ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న చేనేత, పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. నూతన ప్రభుత్వం చేనేత వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం సహకార సంఘాల దగ్గర మాస్టర్ వీవర్స్ దగ్గర పేరుకపోయినా బట్టల నిలువలను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. ప్రభుత్వ సిబ్బందికి యూనిఫారాలకు కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలకు చేనేత వస్త్రాలను బహుకరించి చేనేత పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. చేనేత మిత్ర కు ఇస్తున్న నగదు బదిలీ 5000 రూపాయలకు పెంచి తక్షణమే అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాల ,చేనేత కార్మికుల అన్ని రకాల చేనేత రుణాలు మాఫీ చేసి 80 శాతం సబ్సిడీతో తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు .కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై నూలు, జరీ, రంగులు, రసాయనాలపై వేసిన జీఎస్టీ ని రద్దు చేయాలని వారు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి చేనేత జౌళి శాఖ అధికారులు చేనేత పవర్ లూమ్ కార్మిక సంఘాల నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని సహకార సంఘాలకు వెంటనే ఎన్నికల నిర్వహిస్తామని బకాయిలు చెల్లించి నిలువ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు, నిధుల కేటాయింపు అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.



జాతీయ కమిషన్ సభ్యులు వవాకు కలెక్టర్ స్వాగతం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా పర్యటన కోసం సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు సంబంధించిన సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి.వవాకు జిల్లా కలెక్టర్ హరిచందన, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.



అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర
- నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) నల్లగొండ జిల్లా శాఖ 2024 నూతన సంవత్సర డైరీని సోమవారం సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఆవిష్కరించారు. టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెండింగులో ఉన్న అపరిష్కృత పెన్షనర్ల సమస్యలను కొత్త ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈహెచ్ ఎస్ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం అందుబాటులో తేవాలని కోరారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, జిల్లా కోశాధికారి యండి.అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వనం వాణిశ్రీ, వాడపల్లి రమేష్, నల్లగొండ డివిజన్ గౌరవాధ్యక్షులు గుండాల బిక్షమయ్య, ఎల్. మాధవరెడ్డి, సబ్ ట్రెజరీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఏ.నాగేశ్వరరావు, సీనియర్ అకౌంటెంట్ ఏ. ఉపేందర్, జూనియర్ అసిస్టెంట్ సరిత పాల్గొన్నారు.



సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

- పోలీస్ గ్రీవేన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్గొండ టౌన్

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు. ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

చట్టసభల్లో మహిళల వాటా సాధిద్దాం

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో, కనగల్ మండల కేంద్రంలో ఐద్వా రాష్ట్ర పిలుపుమేరకు ఒకరోజు సభ్యత్వం కార్యక్రమని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్‌పాస్ అయినంత మాత్రాన మహిళలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ఈ సంవత్సరం నుండి మహిళలకు దక్కాల్సిన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మహిళా రిజర్వేషన్ ప్రకారంగా 33శాతం చట్టసభలలో మహిళలకు అవకాశం కల్పించాలని అన్నారు. రాజకీయ కుట్రను ఎదిరిస్తామని. పోరాటాల ద్వారా హక్కులను సాధించుకొని అన్ని రంగాలలో ముందుకు వస్తుంటే, ఏదో ఒక రకంగా మహిళలను అనేక రూపాలలో కులం, మతం పేరుతో అనగదొక్కటానికి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఆవేదన చెందారు. వాటిని ఎదుర్కొనటానికి మహిళలు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ సాధించుకోవాలన్నరు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లో ఒకటి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు సంతోషకరమైన విషయం కానీ, మారుమూల ప్రాంతాల్లోని మహిళలకు ఈ అవకాశం అందటం లేదని ఆరోపించారు. అలాగే మహిళలకు అన్ని బస్సుల్లో కూడా అవకాశం కలిపించాలన్నారు. అలాగే మిగతా అన్ని పథకాలు ప్రభుత్వం వెంటనే అమలుపరచాలన్నారు. ఈ సభ్యత్వంలో భాగంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేస్తూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటూ అలాగే పెరిగిన నిత్యవసర ధరల పై నిరసనలు, ధర్నాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణఅధ్యక్ష కార్యదర్శులు తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, కనగల్ మండల కార్యదర్శి ఎండి.సుల్తానా, వసంత, వెంకటమ్మ, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సకల జనులకు కోట్ల రూపాయలు ఉన్న ఆరోగ్యం సహకరించకపోతే వృధా! ఆరోగ్యమే- మహాభాగ్యం అని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్న తుమ్మలగూడెం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద ఆసుపత్రి మలక్ పేట్ వారి సౌజన్యంతో సోమవారం ఏర్పాటుచేసిన ఉచిత హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి మాట్లాడారు. కరోనా సృష్టించిన విధ్వంసం అనంతరం గ్రామాల్లో ప్రజలు తరచుగా అనారోగ్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామం లోగ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం శుభ సూచకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్, గ్రామ సర్పంచ్ దాసరి రాజు, ఎంపీటీసీ ఉంద్రా భాగ్యమ్మ లింగారెడ్డి, గ్రామాల సర్పంచులు కొండయ్య, నరేందర్ రెడ్డి, దొండ సౌమ్య రమేష్, లైన్స్ క్లబ్ నిర్వాహకులు మోహన్ రావు, బండ సాగర్ రెడ్డి రవీందర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, కాంగ్రెస్ నాయకులు, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య దూది మెట్ల సత్తయ్య, బింగి మహేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు. తుమ్మలగూడెంలో ఉచిత హెల్త్ క్యాంపులో చిన్న తుమ్మలగూడెం, చిప్పలపల్లి, అవులోని బావి గ్రామాల ప్రజలకు, గుండె సబంధిత సంబంధిత ఈసీజీ, టూ. డి .కో, ఈసీజీ, ఎముకల సంబంధించి 630మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత క్యాంపులో యశోద ఆసుపత్రి 13 మంది సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన..

చిన్న తుమ్మల గూడెంలో 5 లక్షల రూపాయలతో, చిన్న తుమ్మల గూడెం ఆవాస పరిధిలోని అవులోనిబావిలో ఐదు లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు నిర్మాణానికి ఎమ్మెల్యే వీరేశం సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీడీవో యాదగిరి గౌడ్, పి ఆర్ ఏ మోహన్, గ్రామ సర్పంచ్ దాసరి రాజు, ఎంపీటీసీ ఉంద్రా భాగ్యమ్మ లింగారెడ్డి, సర్పంచ్లు కొండయ్య, నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్య, నాయకులు దూదిమెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, శ్యాంసుందర్ రెడ్డి,సత్తయ్య, గడ్డం పశుపతి, బింగి మహేష్, స్వామి గౌడ్ పాల్గొన్నారు.

నిర్దిష్ట గడువులోపు సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలి

- వీసీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నిర్దిష్ట గడువులోపు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని సాధించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సీ.ఎం.ఆర్ ప్రగతిపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరిపించి, కోటా మేరకు భారత ఆహార సంస్థ (ఎఫ్ సీ ఐ)కు బియ్యం నిల్వలు చేరవేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. గత డిసెంబర్ 31 నాటికే ఎఫ్సిఐకి సీఎంఆర్ కోటాను చేరవేయాల్సి ఉన్నప్పటికీ, అనేక జిల్లాలలో మిల్లింగ్ ప్రక్రియ పెద్ద ఎత్తున పెండింగ్లోనే ఉండిపోయిందని అన్నారు. ఈ నెల 31 వరకు ఎఫ్సిఐ గడువు పొడిగించినందున, నిర్ణీత సమయంలోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలు చేరేలా చూడాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని, పోలీసు అధికారులను సమన్వయము చేస్తూ, అక్రమార్కులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

అభయహస్తం దరఖాస్తులను సకాలంలో అప్లోడ్ చేయాలి: సీఎస్

కాగా, ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా అభయహస్తం గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లకు సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత గడువులోపు ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. రోజువారీగా నమోదు తీరును పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలను గుర్తిస్తే వాటిని పరిష్కరించాలని హితవు పలికారు. ఈ విషయమై కలెక్టర్ శశాంక మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ద్వారా జిల్లాలో వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని, ప్రతిరోజూ దరఖాస్తులు అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పెండింగ్ లేకుండా పూర్తి స్థాయిలో దరఖాస్తులు ఆన్ లైన్ లో నమోదు చేయిస్తామని అన్నారు. కాగా, ప్రజా పాలన కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలో విజయవంతంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి ప్రశంసించారని సీఎస్ తెలుపుతూ, కలెక్టర్లను అభినందించారు.

కలెక్టర్ సమావేశం..

అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని మిల్లుల వారిగా టార్గెట్ పెట్టి పౌరసరఫరాల అధికారులు సీఎంఆర్ సేకరించాలన్నారు. సీఎంఆర్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్ లను ఏర్పాటు చేసి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ను ఆమె ఆదేశించారు. సిఎంఆర్ సేకరణలో ఎక్కడ జాప్యం చేయరాదన్నారు. మిల్లర్లు సాకులు చెబుతూ ఆలస్యం చేస్తూ సమయానికి సీఎంఆర్ అందించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రభుత్వం గుర్తించినందున, ఈ విషయాన్ని మిల్లర్లు గ్రహించి తగిన రీతిలో అనుకున్న సమయానికి సీఎంఆర్ అందించాలని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు,సివిల్ సప్లయిస్ డీఎం, నాగేశ్వర్ రావు, ఎఫ్సిఐ డియం సుశీల్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్గొండటౌన్



తెలంగాణ రాష్ట్ర ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ వేముల నర్సయ్య ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నల్లగొండ డివిజన్ అధ్యక్షులు చెనగోని అజయ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని తిరుమల థియేటర్లో ఎన్టీఆర్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బత్తుల నాగరాజు, ఉపాధ్యక్షులు మహేశ్వరం అరవింద్, కోశాధికారి యూసుఫ్, నరేష్, శ్రీను, కిరణ్, రవీందర్, మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు మానసిక ప్రశాంతతో ఉండాలి: ఎమ్మెల్యే



నవతెలంగాణ-నకిరేకల్

గర్భిణీ స్త్రీలు మానసిక ప్రశాంతత ఉండాలని సమస్యల ను ఆలోచించి ఆందోళన చెందవద్దని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శ్రీ రామకృష్ణ మఠం హైదరాబాద్ వారి సౌజన్యంతో ఆర్య జనని కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి గర్భంలో ఉన్నప్పుడే శిశువు ఉత్తమ సంస్కారాన్ని పొందితే ఆ శిశువుకు మంచి వ్యక్తిత్వం అలవడుతుందన్నారు. ఆర్య జనని చైర్మన్ అనుపమ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఒత్తిడికి గురికాకుండా కొన్ని వ్యాయామాలను పాటిస్తే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఐసిడిఎస్ సిడిపిఓ అశ్రో అంజుమ్, ఎంపీ ఓ నాగలక్ష్మి, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు పెండెం స్వర్ణలత చంద్రశేఖర్, దొంగరి సోమయ్య, కోనేటి వెంకటయ్య, చిలక నాగులు, చిత్తలూరి నగేష్, ఆర్య జననీ బృందం నిహారిక, అవని, డాక్టర్ దీప్తి పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తాం

- ఐద్వా ఒక్క రోజు సభ్యత్వ నమోదులో వరలక్ష్మి

నవతెలంగాణ-మిర్యాలగూడ



చట్టసభలలో మహిళలకు వాటా సాధించాలని, మహిళల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అన్నారు. ఒకరోజు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలో వార్డులలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ అయినంత మాత్రాన మహిళలకు ఒనగూరింది ఏమీలేదన్నారు. ఈ సంవత్సరం నుండి మహిళలకు దక్కాల్సిన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మహిళా రిజర్వేషన్ ప్రకారంగా 33శాతం చట్టసభలలో మహిళలకు అవకాశం కల్పించాలన్నారు. దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు హత్యలు, హత్యాచారాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రతి ఒక్క మహిళ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. చట్టాలు ఎన్ని ఉన్నా మహిళలకు న్యాయం జరగడం లేదని చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నలగోండ జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన, టౌన్ సహాయ కార్యదర్శి కంచర్ల ఊర్మిళ, ఉపాధ్యక్షురాలు కౌసల్య, సహాయ కార్యదర్శి గంగారపు మణమ్మ, మంగమ్మ, అంజలి, కృష్ణవేణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం రజకుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నల్గొండ పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జంజిరాల గిరి కోరారు.రజకులకు 250 యూనిట్ల విద్యుత్ పథకాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులకు 250 యూనిట్ల విద్యుత్ పథకాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వం ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అర్హులైన రజకులందరికీ ఇందిరమ్మ ఇల్లు, బీసీ బందు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజకులు, రజక సంఘం నాయకులు నాంపల్లి కిరణ్, చిక్కుల అంజయ్య, పగిళ్ల రాజు, నాగిల్ల యాదయ్య,చిక్కుళ్ళ శ్రీను, దామనూరి శ్రీను, నాంపల్లి యాదయ్య, ఎలిజాల శంకర్, నాంపల్లి గోపి, ఎలిజాల వెంకన్న పాల్గొన్నారు.

'విద్యార్థుల అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం'

నవతెలంగాణ-పాలకవీడు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధే కస్తూరిఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య అన్నారు.సోమవారం మండలంలోని బొత్తలపాలెం, జానపహాడ్, పాలకీడు ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు, కస్తూరి ఫౌండేషన్ మాదిరి ప్రశ్నపత్రాలను అందజేశారు.ఫౌండేషన్ చైర్మన్ సహకారంతో వీటిని సభ్యుడు గుడిపాటి కోటయ్య ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు..ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యులు పిడమర్తి వీరబాబు,ఎలకపల్లి మహేష్, సమ్మిడి నవీన్ , పాలకవీడు పాఠశాల హెచ్ఎం ఉపేందర్, కేజీబీవీ ఎస్ఓ సుజాత, ఉపాధ్యాయులు సుందరి వెంక టేశ్వర్లు, కృపానిది, కరుణాబాయ్, తెహరా బేగం,శిరీష , స్రవంతిలు పాల్గొన్నారు.



జిల్లా అధ్యక్షునికి తెలియకుండా కాంగ్రెస్‌లో చేరికలు చెల్లవు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్

నవతెలంగాణ-మద్దిరాల



స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడినైనా తనకు సమాచారం లేకుండా నియోజక వర్గంలో కాంగ్రెస్‌లో చేరికలు చెల్లవని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తెలిపారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఆదివారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు వల్లపు రమేష్‌తో పాటు మరికొంత మంది తమకు సమాచారం లేకుండా చేరారని, అది చెల్లదని తెలిపారు.గతంలో కూడా తనకు సమాచారం లేకుండా చేరికలు చెల్లవని,పార్టీ లైన్ దాటి ఎవరైనా ప్రవర్తిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జాన్‌పహాడ్ ఉర్సు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

- నిరంతర విద్యుత్, తాగునీరందించాలి
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జాన్‌పహడ్ ఉర్సు నిర్వహణ నేపథ్యంలో పటిష్టఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలకీడు మండలం జాన్ పహడ్ గ్రామంలో ఈ నెల తేదీ 25 నుండి 28 వరకు నుండి వరకు జరిగే జాన్‌పహడ్ ఉర్సు నిర్వహణ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి మాట్లాడారు.ఉర్సుకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆదిశగా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉర్సు నిర్వహణ నేపథ్యంలో హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్‌రెడ్డి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.దర్గా ఆవరణ మొత్తం మొరం మట్టిని చదును చేయాలని, భక్తులు పూజా కార్యక్రమంలో ఇబ్బందులు కలగకుండా బారీకేడ్లు ఏర్పాటు చేసి పోలీసుల నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.దర్గా ప్రాంతంలో, పార్కింగ్ ప్లేస్‌లలో నిరంతర విద్యుత్‌తో పాటు తాగునీరు , మెడికల్ క్యాంపులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.వాహనాల పార్కింగ్ ప్రాంతాలు దగ్గరగా ఉండకుండా చూడాలన్నారు.విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, మెడికల్, రెవెన్యూ శాఖల అధికారులు సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది నిర్దేశించిన విదంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నిర్దేశించిన సమయంలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగేశ్వరరావు,జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, డీపీఓ యాదయ్య డీఎస్పీ నాగభూషణం, వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కె.మహ్మద్, సర్పంచ్ కృష్ణ, శ్రీనివాస్, జానీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణంకల్పించాలి

- ఉచిత ప్రయాణంపై స్పష్టత ఇవ్వకుంటే 33 జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తాం

నవతెలంగాణ-చివ్వెంల

ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పించే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులు ఏమిటో స్పష్టం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.సోమవారం గుంపుల గ్రామంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు




కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యాన్ని అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు రాకపోవడం దురదృష్టకరమన్నారు. ఈనెల 30 లోపు ఆర్టీసీ ప్రయాణంలో వికలాంగులకు ఉచిత రవాణా కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేయకుంటే 33 జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని కోరారు.వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.స్వయంఉపాధి రుణాల కోసం గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న వికలాంగులందరికీ షరతులు లేకుండా బ్యాంకు రుణాలను అందించాలని డిమాండ్ చేశారు.ఇళ్లు లేని నిరుపేద వికలాంగులు అందరికీ ప్రభుత్వమే రూ.10 లక్షలతో ఇళ్ల నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ విభాగాల్లో అవుట్‌సోర్సింగ్,కాంటాక్ట్ బేసిక్‌లో ఉద్యోగాలు చేస్తున్న వికలాంగుల ఉద్యోగస్తులందర్ని పర్మినెట్ చేసి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వికలాంగుల ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.వికలాంగుల ఉద్యోగస్తులకు ఆదివారంతో పాటు మరొక రోజు అదనపు సెలవు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధుయాదవ్, జిల్లా నాయకులు, ఆర్ఎంపీ భిక్షం, మిడతనపల్లి లింగయ్య, మండల అధ్యక్షుడు దేవదానం, గుంపుల గ్రామ శాఖ అధ్యక్షులు మోహనాచారి పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించారు..ఈ మేరకు ఆయన పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులు పై విద్యార్థులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి తరగతి గదులతో పాటు వసతి గృహ గదులను కూడా ప్రత్యక్షంగా పరిశీలించారు.భవనం పైఅంతస్తులో ఉన్న తరగతి గదులకు పైన వేసిన రేకులు ఇటీవల గాలి దుమారానికి కొట్టుకొని పోవడంతో విద్యార్థులు పడుతున్న అవస్థలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించి సకాలంలో హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకే రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటుచేసి మౌలిక వసతులు కల్పించకుండా వదిలేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందన్నారు.అంతకుముందు విద్యార్థులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలుకుతూ మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కిరణ్ కుమార్, ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు,మండలఅధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, నాయకులు రెట్నేని శ్రీనివాసరావు,మడ్డి కృష్ణమూర్తి, ఉప్పుల రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం'

నవతెలంగాణ-నేరేడుచర్ల



కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి నానుగోడు ఛత్రునాయక్ అన్నారు. సోమవారం ఆ సంస్థ చైర్మెన్ కస్తూరి శ్రీచరణ్ సౌజన్యంతో నేరేడుచర్ల మండలంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.అంతేగాకుండా దిర్శిచర్ల, పెంచికల్ దిన్నె, మేడారం, దాసారం సోమారం, చింతకుంట్ల ఉన్నత పాఠశాలలలో 200 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటిరీయల్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య,పిడమర్తి వీరబాబు, ఎలకపల్లి మహేష్,నవీన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బట్టుమధు,ఎల్.శ్రీనివాస్‌రావు,సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు మాతంగిసైదులు, నర్సింహారావు, పొన్నంరవికుమార్, ఉమాపతిరెడ్డి, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీలోని 13వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ చెందిన కార్యకర్త బోడ భిక్షం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.సోమవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి భిక్షం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించడంతో పాటు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కందుకూరిబాబు, మృతుని కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణి అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంకతో కలిసి మాట్లాడారు.ప్రభుత్వం ప్రజావాణికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జిల్లాలో ప్రజా అర్జీలపై జిల్లా అధికారులు సత్వరమే పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ఉన్నందున బతుకమ్మ చీరెలు పంపిణీ చేయలేక పోయామని స్థానిక తహసీల్దార్లు, ఎంపీడీఓల సమక్షంలో మండలాల వారీగా చీరలు పంపిణీ చేయాలని సూచించారు.కలెక్టరేట్‌లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్రమం తప్పకుండా అటెండెన్స్ యాప్‌ను రేపు సాయంత్రంలోగా 100 శాతం డౌన్‌లోడ్ చేసుకోవాలని,లేనిపక్షంలో జీతాలు నిలుపుదల చేస్తామన్నారు.జిల్లాలో విద్యుత్, పీఆర్ శాఖల అధికారులు ముందుగా అనుమతులు తీసుకోవాలని తరుచుగా మిషన్ భగీరథ పైప్‌లైన్స్ డ్యామేజ్ అవుతున్నాయని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 27 దరఖాస్తులు అలాగే ఇతర శాఖలకు సంబంధించి 14 మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు ఎంప్లాయిమెంట్ అధికారి మాధవరెడ్డి,డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, డీపీఓ యాదయ్య, డీఏహెచ్ఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ కోటాచలం, ఏఓ సుదర్శన్‌రెడ్డి,అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



'కోదాడ కోర్టు నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా'

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ కోర్టు నూతన భవననిర్మాణానికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్,పద్మావతిరెడ్డి అన్నారు.సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని.నాగార్జున కోదాడ కోర్టులో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో కోదాడలో నాలుగు కోర్టుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.కోర్టులో నెలకొన్న న్యాయవాదులసమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున, ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సెక్రెటరీ శరత్‌బాబు, జాయింట్ సెక్రెటరీసీతారామరాజు, కోశాధికారి పాషా, కల్చరల్ పవన్‌కుమార్, గ్రంథాలయసెక్రెటరీ కరీం, సీనియర్ న్యాయవాదులు ఎస్ఆర్‌కె.మూర్తి, చింతకుంట్ల. లక్ష్మీనారాయణరెడ్డి, మేకల వెంకట్రావు సిలివేరు వెంకటేశ్వర్లు,పగడాల రామచంద్ర రెడ్డి, సుధాకర్ రెడ్డి,కొండల్ రెడ్డి, కృష్ణయ్య, చిత్తలూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని రాజీవ్ క్రీడాప్రాంగణంలో కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ పోటీలు యువకులకే కాకుండా మహిళలకు కూడా నిర్వహించాలన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి క్రికెట్ ఆటలో పాల్గొని స్వయంగా బాల్ వేస్తూ ఉండగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు క్రికెట్ బ్యాట్ తో ఆడుతూ అందర్ని అలరించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బద్వేల్ మోహన్‌రెడ్డి, ముడియాల సత్యనారాయణరెడ్డి, కత్రం బాపూజీరెడ్డి, కత్రం సీతారామరెడ్డి, కత్రంశివాజీరెడ్డి, కత్రం జ్ఞానేం దర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, బాబురెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాండు రంగారావు, పారి సీతయ్య, బుర్ర సుధారాణి పుల్లారెడ్డి పాల్గొన్నారు.

'ఈ-శ్రమ్ క్లైయమ్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలి'

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ్ క్లైయమ్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం ఈ శ్రమ్ కార్డు క్లయమ్స్ గురించి తెలిపారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ శ్రమ్ డేటాబేస్ ద్వారా నమోదు కార్యక్రమాన్ని 21 ఆగస్టు 2021లో ప్రారంభించిందని, ఇన్కమ్ టాక్స్ పరిధిలోకి రానివారు ఈఎస్ఐ, పిఎఫ్ లేని అసంఘటిత రంగ కార్మికులు నమోదు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు, శాశ్వత అంగవైకల్యం సంభవిస్తే లక్ష రూపాయల వరకుఎక్స్‌గ్రేషియా అందుతుందన్నారు. 31 మార్చి 22 లోపు కార్డు తీసుకున్న వారు అర్హులన్నారు.దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ఫిబ్రవరి 19 లోపు ఎంపీడీఓ, ఎంపీఓ ఆఫీసులలో దరఖాస్తు చేసుకోవాలని లేదా లేబర్ ఆఫీసులో సమర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మంజుల, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద ఫొటోగ్రాఫర్‌కు రూ.40 వేల కెమెరా పంపిణీ

నవతెలంగాణ-మోతె

వాసవి సంఘం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సోమవారం మండలపరిధిలోని హుస్నాబాద్ గ్రామానికి చెందిన నిరుపేద ఫొటోగ్రాఫర్ కొత్తూరు అశోకు సికింద్రాబాద్ అన్నపూర్ణ హోటల్‌లో రూ.40 వేల విలువ చేసే కెమెరాను పంపిణీ చేశారు కార్యక్రమంలో గన్నారపు అశోక్‌కుమార్,టి.వెంకటరఘురాం, నర్సింహులు,దన్నారపు శ్రీనివాస్,ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంపీపీ పదవికి చింతా కవిత రాజీనామా

- సర్వసభ్య సమావేశానికి హాజరుకాని ఎంపీటీసీలు

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిషత్ అధ్యక్ష పదవికి ఎంపీపీ పదవికి చింతా కవితా రాధారెడ్డి సోమవారం రాజీనామా చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయంలో పదవులు శాశ్వతం కాదని, చేసిన సేవ మాత్రమే శాశ్వతమని తెలిపారు.మారుతున్న రాజకీయ సమీకరణాలు దృష్ట్యా నాకు అండగా నిలబడి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎంపీటీసీ లే నన్ను వ్యతిరేకిస్తూ నాపై అవిశ్వాసం ఏర్పాటు చేయడంతో మండల అధ్యక్షురాలిగా వారు నా పట్ల విముఖతతో ఉన్నారని భావిస్తున్నట్లు తెలిపారు.వారి అభిప్రాయానికి వ్యతిరేకంగా వెళ్లడం ఇష్టం లేక తన పదవికి రాజీనామా చేస్తూ జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్‌కు రాజీనామాపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మోతె మండల అధ్యక్షులు శీలం సైదులు, సర్పంచులు శెట్టి సురేష్‌నాయుడు, పాముల మస్తాన్, భూక్యా సైదా,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు, దాసరి వీరబాబు, అంబడిపూడి రవికుమార్ పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికికొంతమంది అధికారులు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు ఎంపీటీసీలు హాజరు కాకపోవడం తో ఇంతలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి తన పదవికి రాజీనామా చేసిన విషయం సామాజిక మాధ్యమాలలో తెలవడంతో సమావేశాన్ని వాయిదా వేశారు.ఈనెల 17వ తేదీన అవిశ్వాసం ఉండడం ఎంపీటీసీలు ఎంపీపీ పై గురుగా ఉండడంతో ఆమె పదవికి రాజీనామా చేసినట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

'పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి



ఇటీవల రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావిళ్ళ సీతారామయ్య కోరారు. సోమవారం ఆ సంఘం కార్యాలయంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం జి.సుదర్శన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న మూడు డీఏలు విడుదల చేయాలని, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ పరిమితి 10 లక్షల పెంచి అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో అమలు చేయాలని కోరారు.సంఘం భవన నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతలను అభినందించారు.అనంతరం సీనియర్ పెన్షనర్స్ కృష్ణమాచారి, వి.పద్మమ్మ, వై.నాగమణిలకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా రైస్‌మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, గంట సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎస్.సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, హమీద్‌ఖాన్, లక్ష్మీకాంతారెడ్డి, కృపాకర్ రెడ్డి, సారంగుల నర్సయ్య మందడి పద్మారెడ్డి, సంకేపల్లి విటల్‌రెడ్డి, మండల శాఖ కార్యదర్శి బన్నారి నర్సయ్య, పందిరి సత్యనారాయణ, మద్దూరిరాములు, ఎస్.వెంకటేశ్వరరావు, ఉప్పల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదాడ ఇన్‌చార్జి ఎంపీపీగా మల్లెలరాణి

నవతెలంగాణ-కోదాడరూరల్



ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి తన పదవికి రాజీనామా చేయడంతో జెడ్పీ సీఈవో సురేష్ ఉత్తర్వుల మేరకు వైస్‌ఎంపీపీగా కొనసాగుతున్న మల్లెలరాణిని ఇన్‌చార్జి ఎంపీపీగా సోమవారం నియామకమయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయశ్రీ ఎంపీపీ మల్లెలరాణిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నూతన ఇన్‌చార్జి ఎంపీపీ మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, ఎంపీటీసీలు క్రాంతికుమార్, కలకొండ సౌజన్య బాలకృష్ణ, హిమబిందు సుమన్‌రెడ్డి, సర్పంచులు సాధినేని లీలాఅప్పారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, వెంకటాచారి, ఎంపీఓ పాండురంగన్న, మల్లెల పుల్లయ్య, శెట్టి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునగాల



మండలకేంద్రానికి చెందిన కైరోజు కరుణాకర్ గతనెల 31న ప్రమాదవశాత్తు అకాల మృతిచెందారు.దీంతో మృతుని చిన్ననాటి స్నేహితులు సోమవారం బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఆపద లో వున్న కుటుంబానికి తమ వంతు సహాయంగా వారికి సహకారం అందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్న నాటి స్నేహితులు బంగారపు శ్రీనివాస్, జల్లా వెంకన్న,దోమసైదులు, అంజి, అమరగాని సుమన్, వీరబోయిన శ్రీను , సురేష్ పాల్గొన్నారు.

నూతన రేట్ల ఒప్పందం అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



హమాలీ కార్మికులకు నూతన రేట్ల ఒప్పందం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఫెస్టిసైడ్స్, ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ అసోసియేషన్ వారికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు.2022 జనవరి 5 నాడు రేట్ల ఒప్పందం జరిగి ఇప్పటికి రెండేండ్లు దాటినా దానిని అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. వెంటనే నూతన రేట్ల పెంపుపై కార్మికులతో చర్చలు జరపాలని కోరారు. పెరిగిన ధరల అనుగుణంగా కార్మికుల పరిస్థితిని అర్థం చేసుకొని హమాలీ కార్మికుల నూతన రేట్ల ఒప్పందం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, మేస్త్రీలు బొల్లంఅర్వపల్లి, పోతుల సత్యనారాయణ, రాము, శ్రీనివాస్, నారాయణ తదతరులు పాల్గొన్నారు.

లౌకికతత్వ ఆశలకు ఊపిరి సీపీఐ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

లౌకికతత్వ ఆశలకు సీపీఐ ఊపిరి అని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు.సోమవారం ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రాములు, కంబాల శ్రీనివాస్,దేవర మల్లేశ్వరి, జడ శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, జక్కుల రమేష్, వెంకటేశ్వర్లు, స్టాలిన్ పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీ టికెట్ వెంకన్నయాదవ్‌కు కేటాయించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను డీసీసీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌కు కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మడ్డి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సమావేశంలో మాట్లాడుతూ 30ఏండ్లుగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేశారన్నారు.జిల్లాలో నిత్యం ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ జెండాను మోస్తూ జిల్లాలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన కంటికి రెప్పలా చూసుకుంటూ ప్రజా జీవితం కొనసాగిస్తున్న బీసీ బిడ్డ చెవిటి వెంకన్న యాదవ్ కు భువనగిరి పార్లమెంట్ సీటు కేటాయించాలని కోరారు.ఈ సమావేశంలో గడ్డం శివ, ఉప్పుల ఉప్పలయ్య , భయ్యా ఉప్పలయ్య ,వేమ శ్రీను ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నడిగూడెం, చిలుకూరు, కోదాడ మండలాల సంబంధించిన 135 చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లిండ్లకు కట్నంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందించి పేదల కష్టాల్లో పాలుపంచుకుంటున్నట్టు తెలిపారు.మేనిఫెస్టోలో ఉన్న విధంగా త్వరలోనే కల్యాణలక్ష్మీ చెక్కుతో పాటుగా తులం బంగారం కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
మంగళవారం | జనవరి 09. 2024 | www.navatelangana.com

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సన్మానించిన రాజవంశీయులు



నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వవిప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యని రాజాపేట సంస్థాన్ రాజవంశీ యులు వజ్రేంద్రరావు సన్మానించారు. రాజపేట ఉండాలని అ భివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. మారు మూల మండలం రాజపేటను అన్ని రంగాల్లోని తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ , కిసాన్ సెల్స్ రాష్ట్ర కార్యదర్శి బుడిగి పెంటయ్య గౌడ్, ఎస్టి సెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాంజీ నాయక్, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ జాతీయస్థాయి స్టాఫ్ బాల్ క్రీడకు ఎంపికైన మనుష



నవతెలంగాణ-తుర్కపల్లి

మండలం వాసాలమర్రి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి బండారు మనుష ఎంపికయింది. డిసెంబర్లో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ లో జరిగిన అంతర్ జిల్లా స్టాఫ్ బాల్ క్రీడలో మంచి నైపుణ్యాన్ని కనపర్చినందుకు జాతీయ స్థాయికి ఎంపికయింది. ఈ నెల 10 వ తేదీ నుండి 15వ తేదీ వరకు రాజస్థాన్ బికాన్లో జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలమని, గ్రామ సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ బొల్లారం రేఖ, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పి ఈ టి వీరేశం అభినందించారు.

పార్టీలకతీతంగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-తుర్కపల్లి

పార్టీలకతీతంగా తుర్కపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 37 కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మిగతా పెండింగ్ లో ఉన్న కల్యాణ లక్ష్మి చెక్కులను త్వరలో అందజేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న 6 గ్యారంటీలో రెండు గ్యారెంటీలను అమలుపరిచిందని, మరో వారం రోజుల్లో మరో రెండు పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో మాట్లాడినట్లు త్వరలో పెండింగ్లో ఉన్న రోడ్డులన్నీ మరమ్మత్తు చేస్తామని అన్నారు. అఖిలపక్ష నాయకుల సహాయ సహకారాలతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎలాంటి సంక్షేమ పథకాలు అయినా సరే ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో పంపిణీ చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ మహదేవుని శ్రీనివాస్, తహసిల్దార్ దేశనాయక్ ,ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, పలుగుల నవీన్ కుమార్ ,గిద్దె కరుణాకర్, కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, గోపాల్ పురం ఇన్చార్జి సర్పంచ్ చిక్కుడు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, నాయకులు గడ్డమీది నిఖిల్ గౌడ్, పవన్ రాజ్, పూలపల్లి వెంకటేష్ యాదవ్, పసుల సత్యనారాయణ ,సోముల్ల వెంకటేష్ ,బొల్లారం జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి మంచి పథకాలను కొనసాగిస్తాం అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం, లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ పథకాలు ఒక లక్ష్యంతో ముడిపడినవి, భారత దేశంలో బాల్యవివాహాలను నిరోధించడానికి కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ వంటి పథకాలు బాగా తోడ్పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు భీమగాని రాములు, మొగిలిపాక తిరుమల రమేష్, కానుగు కవిత బాలరాజ్ గౌడ్, ఈదులకంటి భాస్కర్, ఎంపీటీసీ కర్రే విజయ వీరయ్య, భరత్ గౌడ్, కళ్లెం జహంగీర్ గౌడ్, సలీం, బూడిద మధు, గడ్డమీద శ్రీనివాస్ గౌడ్, ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట :స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఆలేరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు తహసీల్దార్ దామోదర్, ప్రజాప్రతినిధులు ఎంపీపీ కోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, స్వరూప బాబు, గుంటి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మేడిశెట్టి సురేష్, ఐరేని నవీన్ కుమార్, నాగిర్తి రాజిరెడ్డి అఖిలపక్ష నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి కోడిగుడ్లు ,వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరాచేసి, నాణ్యమైన బియ్యాన్ని పాఠశాలలకు పంపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రోజున మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను చెల్లించాలని కలెక్టరేట్ ముందు నిరసన తెలిపి, జిల్లా కలెక్టరేట్ హేమంత్ కె జెండగే , డీఈఓ నారాయణరెడ్డి కి వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో కోడి గుడ్డు 7 రూపాయలుకు అమ్ముతుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఐదు రూపాయలు చెల్లించడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతురని, రాగిజావకు డబ్బులు కూడా చెల్లించడం లేదని, కోడి గుడ్ల రేట్లు పెంచి ఇచ్చేంతవరకు గుడ్లు పెట్టబోమని స్పష్టం చేశారు. కార్మికులకు నెలకు రూ 10 వేలు వేతనం ఇవ్వాలని స్లాబ్ రేటు పెంచుతూ నిత్యావసర వస్తువులన్నిటిని కూడా సరఫరా చేస్తూ పిల్లలకు పౌష్టికాహారం కింద కోడి గుడ్డను కూడా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ, నాయకులు నిర్మల, లక్ష్మీ, బుచ్చమ్మ, శ్యామ్, అనసూర్య, వాణి, అండాలు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు సైన్స్ సెమినార్

- డీఈవో నారాయణరెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి, హైదరాబాదు వారు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు, ఛాత్రోపాధ్యాయులకు , విద్యా రంగ క్షేత్ర నిపుణులకు, ఉపాధ్యాయ అధ్యాపకులకు ,యన్జీ వో లకు ఫిబ్రవరి 28 సైన్సు సెమినార్ ను నిర్వహిస్తున్నదని జిల్లా విద్యాశాఖాధికారి కె .నారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైన్సు సెమినార్‌ను "శాస్త్ర విద్య, పురోగమిస్తున్న భారత్" అనే అంశంపైనరాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యావేత్తలు ,ఇతర క్షేత్ర స్థాయి నిపుణుల నుండి సైన్స్ సెమినార్ కొరకై సెమినార్ పేపర్లను (పరిశోధనా పత్రములను) ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు . ఆసక్తి గల సైన్స్ టీచర్లను ఫిబ్రవరి 3లోపు లోపు నిర్దీత ఫార్మాట్‌లో gscertmath sscience@gmail.com కు ఇమెయిల్ పంపడానికి ప్రోత్సహించాలని తెలిపారు . మరింత సమాచారం కోసం జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ నెంబర్ 9000989726ను సంప్రదించాలని తెలిపారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలని వినతి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం తో పాటు స్వచ్ఛంద సంస్థల, బాలల హక్కుల సంఘాల, చైల్డ్ రైట్స్ ఆక్టివిస్ట్ ల సమిష్టి కృషితో, రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాను బాలకార్మిక రహిత జిల్లాగా, చైల్డ్ ఫ్రెండ్ డిస్ట్రిక్ట్ గా ఏర్పాటు చేయాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక, ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ (జిల్లా రెవెన్యూ అధికారి)కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఆర్‌పిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల వినోద్ కుమార్, ఐపా జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ కొందరు అధికారులు బాలల సంక్షేమానికి, అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని వారు ఆరోపించారు. ప్రతి సంవత్సరం ఈ నెల1 నుండి 31 వరకు జరిగే ఆపరేషన్ స్మైల్, జూన్ 1 నుండి 31 వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్‌ల సమావేశంలలో అందరి భాగస్వామ్యం ఉండడం లేదని ఆరోపించారు. కొందరు అధికారులు, తమకు అనుకూలంగా ఉన్న వారికి, పిల్లల హక్కుల ,అభివృద్ధికి, సంబంధం లేని వారికి ఆహ్వానాలు పంపి, సమావేశాల్లో భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక మంది బాలలు బడి మానేసి పట్టణాల్లో భిక్షాటన చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇటుక బట్టీల్లో, కర్మాగారాల్లో కార్మికులుగా పని చేస్తున్నారని వారు తెలిపారు.


దివీస్ సాయం మరువలేనిది



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం, కాట్రేవ్ గ్రామాలలో జిల్లా మండల పరిషత్ పాఠ శాలల విద్యార్థిని విద్యార్థు లకు సోమ వారం డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. అనంతరం పిల్లలకు కావాల్సిన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజలి అంకిరెడ్డిగూడెం సర్పంచ్ ముద్దం సుమిత్రస త్తయ్యగౌడ్ మాట్లా డుతూ అంకిరెడ్డిగూడెం గ్రామానికి దివీస్ ఎన్నో రకాలుగా అభివృద్ధి సంక్షేమ పనులు చేసిందని కొని యాడారు. సిఎస్ఆర్ నిధులతో విద్యాభివృద్ధికి అనేక రూపాయల డబ్బులు ఖర్చు చేసిందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, భీమగోని అండాలు దివీస్ సిఎస్ఆర్ ఇన్‌చార్జి వల్లూరి వెంకటరాజు,సాయికృష్ణ కాట్రేవ్ ఎస్ఎంసి చైర్మన్ బచ్చ సత్యనారాయణ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


'కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి'



నవతెలంగాణ-బీబీనగర్

కేంద్ర ప్రభుత్వ ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి నవీన్ కుమార్ షా అన్నారు. సోమవారం నాడు బీబీనగర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రజలు వ్యాపార శుద్ధ జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2047 సంవత్సరం నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన స్వావలంబన దేశంగా కృషి చేస్తామని అన్నారు. ప్రజలు తమ జీవన ప్రమాణాలను పెంచుకోవాలని, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, ముద్ర యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం, దదితర కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ది పొందిన లబ్దిదారులు తాము ఏ విధంగా పదకాలు సద్విని చేసుకున్నది తమ ఆర్థిక అభివృద్ధికి దోహదపడిన విజయగదాలను లబ్దిదారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమావేశంలో వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్ గౌడ్, జడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీ రామకృష్ణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, ఏపీజీవీబీ మేనేజర్ శంకర్ రెడ్డి, ఎంపీఓ స్వాతి, మెడికల్ ఆఫీసర్ యాదగిరి, వివిధ శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-రామన్నపేట

జీవితం పై విరక్తితో వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్ పై సోమవారం జరిగింది. రైల్వే పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బొడ్డు శ్రీరాములు (52) మద్యానికి బానిస అయ్యాడు. ఆదివారం రాత్రి కూడా బాగా మందు తాగి ఆలస్యంగా ఇంటికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో జీవితంపై విరక్తి చెందిన శ్రీరాములు అదే రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోయిన శ్రీరాములు ఎంతకీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికిన ప్రయోజనం లేకుండా పోయింది. సోమవారం ఉదయం కేఎం నెంబర్ 43/3-4, రామన్నపేట - వలిగొండ రైల్వే స్టేషన్ ల మధ్యన రైల్వే కీ మాన్ బి వెంకటేశ్వర్లు ట్రాక్ చెకింగ్ విధులు నిర్వహిస్తుండగా మృతదేహం లభించింది. పోలీస్ విచారణలో శ్రీరాములుగా గుర్తించారు. మృతుడి భార్య బొడ్డు సుగుణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై సాలకమ్మ తెలిపారు.

11న శ్రీ మత్స్యగిరి ఆలయంలో హుండీలు లెక్కింపు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గల హుండీలను ఈ నెల 11వ తేదీన ఉదయం 11 గంటలకు లెక్కించనున్నట్టు ఆలయ కార్యనిర్వాహణ అధికారి హోహన్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 14న గోదా రంగనాథ స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

జాతీయ స్థాయి అండర్- 17 స్కూల్ గేమ్స్



నవతెలంగాణ-రాజాపేట

గత నెల 22న నిర్మల్ జిల్లా ఎస్‌టీఆర్ మిని స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీ లలో 10వ తంగతి చదు వుతున్న జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల బొందు గుల విద్యార్థి బాల్ద జశ్వంత్ ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు తరుపున ఆడి మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ నెల 10-01-2024 నుండి 15-01-2024 తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని బీకనీర్ లో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అష్రఫ్ జాని షేక్ గారు, వ్యాయమ ఉపాధ్యాయులు మధు గారు, ఎస్ ఎమ్ సీ చైర్మన్ బాల్దా శ్రీశైలం గారు, గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి గారు, ఎంపీపీ గోపగాని బాలామని గారు, బాల్దా శ్రీకాంత్ గారు, మర్ల మల్లేశం గారు, మాచి రెడ్డి సురేందర్ రెడ్డి గారు, ఉపాధ్యాయ బృందం అపర్ణ దేవి, కృపా ప్రచారిని, జహంగీర్,నాగమణి, పాండు, వేణుగోపాల్, రాజయ్య మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

9,10 తేదీల్లో సీపీఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు

- పట్టణ కూడళ్లలో భారీ ఎత్తున ఎర్ర జెండా తోరణాలు



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 9,10 తేదీల్లో సీపీఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్లో జరుగనున్న జిల్లాస్థాయి శిక్షణ తరగతులకు చౌటుప్పల్ పట్టణం ముస్తాబైంది. ఆ పార్టీ నాయకులు జాతీయ రహదారి వెంట, పట్టణ ప్రధానకూడళ్ల వద్ద ఎర్రజెండా తోరణాలు భారీఎత్తున అలంకరించారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో జిల్లావ్యాప్తంగా 160 మంది ప్రతినిధులు పాల్గొననున్నట్టు ఆ పార్టీ నాయకులు తెలిపారు. మొదటి రోజు ప్రారంభ ఉపన్యాసాన్ని సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు చేయనున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు. మారుతున్న రాజకీయ పరిణామాలను పార్టీ కార్యకర్తలు పక్కదోవ పట్టకుండా ఉండేందుకు ఈశిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడనున్నట్టు పేర్కొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై రాష్ట్ర నాయకులు తరగతుల్లో బోధించనున్నట్టు, అందులో భాగంగా రాజకీయ శిక్షణ తరగతులకు వేదిక కాబోతున్న చౌటుప్పల్ పట్టణం ఎరుపుమయంగా మారింది. చౌటుప్పల్ మండల, పట్టణ నాయకులు ఇట్టి కార్యక్రమ పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నర్సింహా, గంగదేవి సైదులు, మండల, మున్సిపల్ నాయకులు తడక మోహన్, దండ అరుణ్‌కుమార్, బత్తుల దాసు, బోయ యాదయ్య పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణ కోసం చలో పార్లమెంట్ :ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఛలో పార్లమెంట్ పోస్టర్లను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ మాట్లాడారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడమే కాకుండా మతపరమైన విధ్వంసక పథకంతో విద్య రాజ్యాంగ స్ఫూర్తికి, భావవ్య క్తీకరణకు భిన్నంగా ఉందన్నారు. నూతన విద్యావిధానం పేరుతో విద్యా రంగాన్ని కాశాయీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ తరుణంలో విద్యారంగాన్ని పరిరక్షించేందుకు ఎస్ఎఫ్ఐ, ఇతర లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాశ్, సాతిరి మనోజ్, నత్తి నరేశ్, విక్రమ్, సాగర్, శ్రావణ్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నిర్వహించనున్నట్లు ఉమ్మడి నల్లగొండజిల్లా డిసిసిబి చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలియజేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, సెక్రెటరీ జనరల్, గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు, పట్టణ జనరల్ సెక్రటరీలు, మదర్ డైరీ డైరెక్టర్లు, రైతుబంధు సమితి అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాల అధ్యక్షులు, నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు హాజరై సభ విజయవంతం చేయాలని కోరారు.

డీసీసీబీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

డీసీసీబీనూతన సంవత్సర 2024 క్యాలెండర్, డైరీని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి కార్యాలయంలో సోమవారం పాలకవర్గ సభ్యుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలకవర్గ డైరెక్టర్లకు, కార్యాలయ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు మహేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జీఎం వసంతరావు, డీజీఎంలు, ఎజీఎంలు, బ్యాంకు డైరెక్టర్లు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజపేటలో తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-రాజాపేట


తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ ఉపాధ్యాయ సంఘం రాజపేట శాఖ ఆధ్వర్యంలో 2024 నూతన క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు, రఘునాథపురంస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రమాదేవి , మండల అధ్యక్షులు బుగ్గారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పున్న సత్యానంద్ తపస్ బాధ్యులు కటకం నాందేవ్, కటకం లక్ష్మణ్, తమ్మలి శ్రీహరి ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమోషన్స్ బదిలీ చేపట్టాలని ,317 ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, పెండింగ్ డి . ఏ ప్రకటించాలని, ఇంకా అనేక సమస్యల గురించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పరిష్కరించాలన్నారు.

రైతు కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బండ సోమరం గ్రామానికి చెందిన యాట కిష్టమ్మ అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం చందుపట్ల బ్యాంకు తరపున రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మెన్ ఎలిమినేటి మల్లా రెడ్డి, డైరెక్టర్లు భూర్గా సౌజన్య లక్ష్మారెడ్డి, నల్ల లక్ష్మి, పెద్దింటి మల్లారెడ్డి, సంఘసిబ్బంది , సీఈఓ దంతూరి నర్సింహ్మా , నల్లమాసు.రాములు, ముస్కు నవీన్ కుమార్ రెడ్డి, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానం కోరుతూ కలెక్టర్‌ను కలిసిన కౌన్సిలర్లు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పైన అవిశ్వాస తీర్మానం ను కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే కి,8 కౌన్సిలర్ల పథకాలతో కూడిన ప్రతులను, వార్డు కౌన్సిలర్లు భేతి రాములు, గుత్త సమంతా రెడ్డి, స%శీ%గ భూపతి కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఆలేరు మున్సిపల్ లో 12 మంది కౌన్సిలర్లకు గాను 5 కాంగ్రెస్ 2 బిజెపి 1 మొత్తం 8 మంది కౌన్సిలర్ లు చైర్మన్ కు వ్యతిరేకంగా సంతకాలు చేశారు.త్వరలో నే అవిశ్వాసం తీర్మానం పై నిర్ణయం తీసుకుంటామని కౌన్సిలర్ లకు హామీ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది.

అయ్యప్ప స్వామి పూజలో బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల కేంద్రంలోని బేతాళ శ్రీనివాస్ గురుస్వామి 18వ అయ్యప్ప పాదాన్ని పూర్తిచేసుకుని శబరిమల బయలుదేరుతున్న సందర్భంగా సోమవారం ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య గురుస్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు పాల్గొన్నారు.

మంత్రి వెంకటరెడ్డికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసం వద్ద రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం ఉన్నారు.

రాచకొండ పోలీస్ కమిషనర్‌ను కలిసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం రాచకొండ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి, మాట్లాడారు.



కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరి

- కలెక్టర్‌కు స్వాగతం పలికిన ఎస్పీ అదనపు కలెక్టర్ లు,పలు శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



నల్గొండ జిల్లా కలెక్టర్ గా హరిచందన దాసరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్ చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్‌కు అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్‌కు చేరుకున్న కలెక్టర్ ఇంతవరకు ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా కొనసాగిన అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ నుండి బాధ్యత లు స్వీకరించారు. కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను ఛాంబర్లో ఎస్పి.చందన దీప్తి, అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్(రెవెన్యూ)జె.శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఆర్డీఓ లు,మున్సిపల్ కమిషనర్ లు, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్ కు పూల బొకేలు అందజేసి సాదరంగా కలిశారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

- ప్రజల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దు
- అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలి
- నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సహకరించాలి
- దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలూనాయక్

నవతెలంగాణ- డిండి

దేవరకొండ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధిచేసేందుకు అధికారులు సహకరించాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలూనాయక్ అన్నారు. సోమవారం డిండి మండల సర్వసభ్యసమావేశం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్‌రావు అధ్యక్షతన జరిగింది, ఈ . ఈ సందర్భంగా పలువురులు సర్పంచులు, ఎంపీటీసీలు తమ గ్రామాలలో ఉన్న సమస్యలను పరించలేదని అధికారులను నిలదీశారు. డిండి సర్పంచ్ మేకల సాయమ్మ మాట్లాడుతూ...డిండి గ్రామపంచాయితి పరిధిలోని ఎస్సీ కాలనీకి మంచినీటి సరఫరా జరగటంలేదని, పైపులు పగిలిపోయాయని, అధికారులకు ఎన్నిసార్లు తెలిపినా పనిచేయటంలేదని, అధికారులు నిర్లక్షం వహిస్తున్నారని ఆమె మిషన్‌భగీరథ ఎఈని నిలదీశారు. ఎంపీటీసీ ఆమనగంటి రాధిక డిండి మండలం కేంద్రంలోని అంగడిబజారును 50 ఫీట్ల బీటీ రోడ్డు వేయాలని కోరారు. ఇందుకు కోటీ 25 లక్షలతో ఎస్టిమేట్ చేసినట్లు ఏఈ తెలిపారు. ప్రతాప్‌నగర్‌లో గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం మంజూరు చేయలేదని, ప్రతాప్‌నగర్ డిండి మండలంలో లేదాఅని ప్రతాప్‌నగర్ సర్పంచ్ జర్పుల లక్ష్మీతిరుపతినాయక్ ఏఈని అడిగారు. బాపన్‌కుంట నుండి గోనబోయినపల్లి వరకు సాగునీటి కాలువ సరిగాలేదని అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదని ఆమే ఆరోపించారు. వెంటనే ఎస్టిమేట్ చేసి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే బాలూనాయక్ అధికారులను ఆదేశించారు. చెర్కుపల్లి సర్పంచ్ ఏమిరెడ్డి సుధామణివెంకట్‌రెడ్డి డిండిప్రాజెక్టు షటర్లు లీకవుతున్నందున వాటి స్థానంలో కొత్త షటర్లు బిగిస్తామని చెప్పి పాత షటర్లను రిపేర్‌చేయించి బిగించారని, మళ్లీ నీరు లీకవుతుందని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే కాంట్రాక్టర్‌కు బిల్లు ఆపివేయాలని ఆదేశించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ... అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను నోట్ చేసుకొని వాటిని పరిష్కరించాలని, సమావేశానికి సకాలంలో రిపోర్టులు అందజేయాలన్నారు. మండలం అభివృద్ధి జరగాలంటే క్రిందిస్థాయినుండి జరగాలన్నారు. ఎమ్మెల్యే బాలూనాయక్ మాట్లాడుతూ.... ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రజలు ఆకాంక్షతో ఎన్నుకొన్న ప్రభుత్వం అన్నారు. అన్ని గ్రామపంచాయితిలో ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని, మూతపడిన పాఠశాలలను మళ్లీ తెరిపిస్తామని, సరిపడా ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు. అంగన్‌వాడికి ప్రభుత్వం భవనాలు లేని గ్రామాలలో కొత్తగా భవనాలు నిర్మిస్తామన్నారు. ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారిగా ఉండాలని, వారు చేయాల్సిన పనులు రూల్స్‌కు వతిరేకంగా చేయవద్దని, ప్రజలు నిర్భయంగా అధికారుల వద్దకు వచ్చేలా అధికారులు వ్యవహరించాలన్నారు. నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో 2 పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం ఖర్చుకు 10 లక్షల రూపాయలు ప్రభుత్వం అందచేయటం పథకం అమలుచేసిందన్నారు. అనంతరం ఎంపీపీ సర్పంచు, ఎంపీటీసీలు ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. ఈ సర్పంచుల చివరి సమావేశమైనందున సర్పంచులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ తిరుపతయ్య, ఇన్‌చార్జి ఎంపీడీఓ డానియల్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ...

ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా ఆందోళనలు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరారెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న దేశంలోని జిల్లా ,మండల కేంద్రాలలో నిరసన ర్యాలీలు, ఆందోళనలు చేపట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన ఆసంఘం నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు వ్యక్తులు, శక్తులకు అప్పగిస్తుందన్నారు. మోడీ పేద, మధ్యతరగతి ప్రజలను విస్మరించి, కార్పొరేటు సంస్థలను భజన చేస్తూ కార్మిక, కర్షక, ఉద్యోగుల విమర్శిస్తున్నారన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఆకలి చావులు సమస్యలు ,ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, కార్పొరేటు కర్తవ్యాలను ఎజెండాగా కలగలిపి ముందుకెళ్తూ కార్మిక కర్షకులు ఐక్యతను దెబ్బతీయడానికి నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిరసన ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేయాలని వీరారెడ్డి పిలుపునిచ్చారు .ఆంధ్రప్రదేశ్లో అంగన్వాడి ఉద్యోగులపై ఇస్మాప్రయోగించడం తీవ్రంగా ఖండిస్తూ, జీవో 2ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నెల రోజుల పాలనపై మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయాలని కోరారు. భవిష్యత్తులో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే లకు కలిసి వినతి పత్రాలు ఇవ్వమనట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య,ఎస్ నాగరాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్,నల్లా వెంకటయ్య,శ్రీను,ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా నాయకులు విమల, పుష్పలత,అలివేలు, పార్వతి,సర్వం,సాయి, అంగన్వాడి నాయకురాలు పరిపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ- భువనగిరి రూరల్



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వారు ప్రజల నుండి 27 దరఖాస్తులను స్వీకరించారు.15 రెవెన్యూ శాఖ, 4 జిల్లా పంచాయతీ కార్యాలయం, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయితీరాజ్, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ, గిరిజన సంక్షేమశాఖ, ఉపాధి కల్పన శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు.సోమవారం మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ముందుగా కార్యక్రమంలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకను ప్రారంభించి మాట్లాడారు.లూయిస్ బ్రెయిలీ పడిన ఇబ్బంది కారణంగా బ్రెయిలీ లిపిని కనిపెట్టారని, బ్రెయిలీ లిపి ప్రాముఖ్యతను వివరించారు. నేటి ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాల గురించి ఆలోచిస్తూ 175 ఏండ్ల కిందటే అంధ సమాజం కోసం లూయిస్ బ్రెయిలీ ముందు చూపుతో అలోచించి వారి జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు.అంధుల కోసం 12 చుక్కలతో లిపి తయారు చేశారని,మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల కమిషన్ ఈవీఎం మిషన్‌లో బ్రెయిలీ లిపిని కూడా పెట్టిందన్నారు.బ్రెన్ లాంగ్వేజ్ ద్వారా అందరికీ తెలియజేశామని ఒతెలిపారు కమిటీ సభ్యులు తెలిపిన విధంగా అన్నింటిని రాష్ట్ర నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్‌రెడ్డికి తెలిపి వీరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, ఎస్సీ అభివృద్ధి అధికారి దయానందరాణి,డీఎంహెచ్ఓ కోటాచలం, వెంకట రమణ పాల్గొనారు.



నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వవిప్

నవతెలంగాణ-బొమ్మలరామరం

నవతెలంగాణ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య సోమవారం మండల కేంద్రంలోని ఆవిష్కరించారు. పత్రికలు నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని, అందులో నవ తెలంగాణ పాత్ర ప్రత్యక్షమైందన్నారు. నవతెలంగాణ పత్రిక బడుగు, బలహీన వర్గాలకోసం కృషిచేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చేలా కథనాలు రాయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు కీలక సూచనలు పత్రికలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, సింగల్ విండో చైర్మెన్ గుడె బాల్ నర్సయ్య, ఎంపీటీసీ హేమంత్ రెడ్డి, శ్రీహరి నాయక్, సర్పంచ్ తిరుమల కవిత వెంకటేశ్ గౌడ్, రాంపల్లి మహేష్ గౌడ్, యంజల కళ, లక్ష్మీ నరసయ్య, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, నవతెలంగాణ రిపోర్టర్ అనిల్ పాల్గొన్నారు.

శ్రీరామ్‌సాగర్ జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



శ్రీరామ్‌సాగర్ ప్రధాన కాలువకు జనగామ జిల్లా కొడకండ్ల మండలకేంద్రంలోని నర్సింగాపురం బయన్న వాగు రిజర్వాయర్ నుండి తుంగతుర్తి ప్రాంతానికి సోమవారం నీటిని విడుదల చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఈ సందర్భంగా శ్రీరామ్‌సాగర్ జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గానికి నీటిని విడుదల చేయాలని ఉద్దేశంతో రైతాంగం కోరిక మేరకు నీటిని విడుదల చేశామని తెలిపారు.. రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయంలోనే తుంగతుర్తి ప్రాంతానికి శ్రీరామ్ సాగర్ జలాలను విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని చెప్పారు.నాడు తుంగతుర్తి నియోజకవర్గమంతా సాగు, సాగునీరు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే శ్రీరామ్‌సాగర్ కాలువల ద్వారా నీటిని విడుదల చేశారని చెప్పారు. ఈ ప్రాంతం నుండి ప్రతిరోజు వందలాది లారీల ద్వారా ఇసుకను తరలించిన మూలంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగు తాగునీటి కోసం రైతులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ ఏడాది రైతులకు తాగునీరందించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, నీటిపారుదల శాఖ అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్, నాయకులు పేరాల వీరేష్, జిమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య, సుంకరి జనార్ధన్, మూల అశోక్‌రెడ్డి, యాదగిరి, నవీన్, పాలకుర్తి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ మున్సిపాలిటీకి.. టెండర్లు ఎప్పుడు ?

- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపల్ కాంప్లెక్స్‌లో 92 షాపులలో దళారీ వ్యవస్థ నిర్మూలించాలని బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపల్ కాంప్లెక్స్ లో ప్రభుత్వం నిర్వహించిన షాపులకు నేటికీ టెండర్లు లేకపోవడంతో మున్సిపల్ కాంప్లెక్స్‌లలో దళారీ దందా నడుస్తుందన్నారు. ఎంతోమంది నిరుద్యోగులు జీవన ఉపాధి కోసం వ్యాపారం చేసుకుంటూ నెలకు 25 వేల నుండి 30 వేల వరకు షాపుల యాజమాన్యాలు దళారులకు చెల్లిస్తున్నారని చెప్పారు. మున్సిపాలిటీ షాపులు నిర్మించిన నాటినుండి ఇప్పటివరకు టెండర్లు వేయకపోవడంతో వారి సొంత షాపుల చలామణి అవుతూ నిరుద్యోగ యువతకు తీవ్ర ఇబ్బంది మారింది దయచేసి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్పందించి మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఉన్నటువంటి 92 షాపులకు బహిరంగ టెండర్లు పూర్తిచేసి వ్యాపారస్తులకు మాత్రమే షాపులు దక్కేలా చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. దళారీ దందా లేకుండా ప్రభుత్వానికి ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహ, బీసీ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు చిలకల మురళి యాదవ్, నరేష్, గంగాధర్, గోపి, రాములు పాల్గొన్నారు.



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- డిండి

డిండి మండలంలోని పలు అభివృద్ధి పనులలో ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ సోమవారం పాల్గొన్నారు. డిండి మండలం టి. గౌరారం గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. శేషాయికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ భవనంను ఆయన ప్రారంభించారు. డిండి పట్టణం నుండి గోనకొల్లు గ్రామం వరకు నూతనంగా నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. స్థానిక బస్టాండు వద్ద రఘురామ ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీత, డిండి సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, ఎంపీటీసీలు రాధిక, బి.వెంటయ్య, చెర్కుపల్లి సర్పంచ్ ఏమిరెడ్డి సుధామణి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, డి. వెంకటేశ్వర్‌రావు, అడపాల వెంకటరమణారెడ్డి, ఏమిరెడ్డి వెంకట్‌రెడ్డి, యాదగిరిరావు, సుకాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తూం బుచ్చిరెడ్డి, మేకల కాశన్న, గడ్డమీది సాయి, పోలం లక్ష్మణ్, బీముడునాయక్, లక్‌పతినాయక్, లోక్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-నకిరేకల్



భూ పరీక్ష యంత్రాన్ని నకిరేకల్ పరిధిలోని రైతులందరూ వినియోగించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో నకిరేకల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీకి నాబార్డ్ తెలంగాణ సహకారంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం & ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో భూపరీక్ష యంత్రాన్ని వ్యవసాయ అధికారులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన టెక్నాలజీని వినియోగించుకొని తక్కువ మందులతో ఎక్కువ దిగుబడి ఇచ్చే పంటలను పండించవచ్చన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలతో రైతులు వాతావరణానికి అనుకూలంగా పంటలు వేసి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. డిడిఎం వినయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీల బలోపేతం చేయడం కోసం నాబార్డ్ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ట్యూన్స్ డిజైన్ తితిక్ష ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వాడపల్లి రమేష్, సి ఎస్ ఎ ప్రతినిధి వి.రామ్మూర్తి, నకిరేకల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వైస్ చైర్మన్ భూపతి రమాదేవి, కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ చైర్మన్ సిహెచ్ సైదమ్మ, నకిరేకల్ డైరెక్టర్లు వి. శ్రీనివాస్, స్విచ్ భిక్షమయ్య, దశరథ రెడ్డి, సైదులు, భూపతి శ్రీనివాస్, సీఈఓ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడారంగంలో రాణించాలి

నవతెలంగాణ-చింతలపాలెం



యువత క్రీడారంగంలో ఉన్నతస్థాయిలో రాణించాలని డీఎస్పీ ప్రకాష్‌యాదవ్ అన్నారు. మండలకేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చేపట్టే రెండు తెలుగు రాష్ట్రాల క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదిరెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోర్తల వెంకట్‌రెడ్డి,ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అంబటి రాజశేఖర్‌రెడ్డి, షేక్‌బడే, వి.సంజీవరెడ్డి, కోటిరెడ్డి, షేక్. జానిమియా, ఉదయ్, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సీతారెడ్డి, ఇంద్రారెడ్డి, జానిమియా, వెంకటేశ్వర్లు, గులాంహుస్సేన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన నీలం పద్మ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి సీతక్కలను హైదరాబాదులో మంత్రుల నివాసం వద్ద సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూల బోకే అందజేసి , నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న కార్పొరేషను పదవులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పని చేసిన మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

మంగళవారం | జనవరి 09. 2024 | www.navatelangana.com

ఆక్సిజన్ కాన్సన్‌టేటర్ బహూకరణ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ప్రభుత్వాస్పత్రికి వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఆక్సిజన్ కాన్సన్‌టేటర్‌ను సోమవారం బండారు పద్మ సాంబశివరావు మనువరాలు చార్వి ఉదంతిక సహకారంతో సూపరింటెండెంట్ దశరథకు సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో పబ్బతి వేణుమాధవ్, ఐపీసీలు పబ్బా గీతా, చల్లా విజయ్ శేఖర్, జిల్లా ఇన్‌చార్జి జగిని ప్రసాద్, రీజియన్ చైర్మెన్ చల్లా లక్ష్మీనర్సయ్య, జోన్ చైర్మెన్ బెలిదే భరత్,బండారు శ్రీనివాసరావు, బండారు రంగారావు, హరిప్రసాద్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి మధు సూదన్‌రావు, రాయపూడి వెంకట నారాయణ,వంగవేటి ప్రశాం త్, క్లబ్ సభ్యులు, బండారు జయకృష్ణ, సాయి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



'సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని యర్రవరం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన గోదాంనూతన సంఘ కార్యాలయం గోల్డ్ చెస్ట్ లాకర్స్ ను ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణకుమారిశేషు,ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నంబూరి సూర్యం, కొప్పుల సుభాష్‌రెడ్డి, భాషబోయిన భాస్కర్, వరప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సీఈవో హుస్సేన్ పాల్గొన్నారు.



మున్సిపాల్టీలో కోమటిరెడ్డి మార్క్

- చైర్మెన్ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి రెడ్డిపై సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ మందిరంలో ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి పై నెగ్గిన అవిశ్వాస తీర్మానంపెట్టారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మొత్తం 48 మంది కౌన్సిలర్లు ఉండగా 47 మంది అవిశ్వాస కార్యక్రమానికి హాజరయ్యారు. అవిశ్వాసానికి అనుకూలంగా 41 మంది, వ్యతిరేకంగా ఐదుగురు ఓటు వేశారు. అవిశ్వాసం నెగ్గడంతో చైర్మెన్ సైదిరెడ్డి పదవిని కోల్పోయారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ గైర్హాజరు కాగా వార్డ్ స్వతంత్ర కౌన్సిలర్ పిల్లి రామరాజు తటస్థంగా ఉన్నారు. నల్లగొండ మున్సిపాలిటీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరో సారి మార్కు సాధించారు.



4 ఏండ్లుగా అనేక అవమానాలు: వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్

గత 4 సంవత్సరాలనుండి అనేక వేధింపులకి అవమానాలకి గురి చేశారు. నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. సొంత నిర్ణయాలు తీసుకొని ఇష్టమొచ్చినట్లు ఒంటెద్దు పోకడలకి వెళ్లారు. గతంలోనే వీరికి వ్యతిరేకంగా క్యాంపు ఏర్పాటు చేశాము. ఒక మహిళా కౌన్సిలర్ ఇంటి పైన దాడి చేసిన దూర్మార్గులు వీరు. ఉన్న 21 మందిలో 16 మంది వారికి వ్యతిరేకంగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో విప్ ఎలా జారీ చేస్తారు. మొత్తం ఉన్న సభ్యుల్లో 41 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు.

అవిశ్వాసంలో పాల్గొన్న సభ్యులకు ధన్యవాదాలు

పార్టీలకతీతంగా నల్గొండ అభివద్ధికి పని చేస్తాను అని హామీ ఇస్తున్న సహకరించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

వందల కోట్లతో అభివద్ధి చేశా: మాజీ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి

నాలుగేండ్లుగా అప్పటి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మంత్రి జగదీశ్ రెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపాలిటీ ని వందల కోట్లతో అభివద్ధి చేశా అవినీతి చేస్తే అవిశ్వాస తీర్మానం పెట్టాలి. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే అవిశ్వాసం పెట్టారు. కొందరు కౌన్సిలర్లు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ ఉంటారు. డబ్బుకు అమ్ముడుపోయిన వారు మళ్లీ ఎలా ప్రజలకు న్యాయం చేస్తారో పట్టణ ప్రజలు ఆలోచించాలి.

విప్‌ను ధిక్కరించి కాంగ్రెస్‌కు ఓటేశారు

తాము రాజకీయ విలువలతో ఉండి ఆనాడు బొడ్డుపల్లి లక్ష్మిను దింపలేదని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఇలాంటి రాజకీయాలు తగవన్నారు. ఆయన ఎమ్మెల్యే మంత్రిగా ఉన్న 20 ఏళ్ల కాలంలో అభివద్ధి ఏం చేయలేదు కనీసం ఇప్పుడైనా.. నల్లగొండ అభివద్ధి మీద కోమటిరెడ్డి ఫోకస్ పెట్టాలని, కుట్రలు కుతంత్రాలతో సొంత పార్టీకి అన్యాయం చేసిన కౌన్సిలర్లపై అనర్హత వెయిట్ వేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

చైర్మెన్ కారును అడ్డుకున్న పోలీసులు..

అవిశ్వాస తీర్మానం ముందు మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి తన వాహనంలో అవిశ్వాస తీర్మానానికి మున్సిపల్ కార్యాలయానికి రాగా అప్పటికే మున్సిపల్ గేటు వద్ద భారీ బందోబస్తుతో ఉన్న పోలీసులు గేటు వేసి చైర్మన్ వాహనాన్ని గేట్ లోపటికి రాకుండా అడ్డుకున్నారు. కారు బయటపెట్టి అవిశ్వాసానికి నడుచుకుంటూ వెళ్లాలని పోలీసులు మందడి సైదిరెడ్డికి సూచించారు. దీంతో కోపంతో ఊగిపోయిన చైర్మెన్ నా ఆఫీసుకు నేను వస్తే నన్నే అడ్డుకుంటారా అంటూ పోలీసులపై మండిపడ్డారు. దీంతో అడిషనల్ ఎస్పీ హనుమంతరావు జోక్యం చేసుకొని చైర్మెన్ వాహనాన్ని కార్యాలయంలోకి అనుమతించారు.



నర్సింహ సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ పట్టణ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎడవల్లి నరసింహ మృతి పార్టీకి తీరని లోటని యాదాద్రి భువన జిల్లా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు సోమవారం కామ్రేడ్ ఎడవెల్లి నరసింహ గారి పార్థివ దేహం పై పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నర్సింహ ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ ,కల్యూరి రామచందర్, పట్టణ శాఖ కార్యదర్శి గర్దాసు నరసింహ, పట్టణ నాయకులు వేముల లక్ష్మయ్య, సైదులు ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, నాయకులు వేముల జ్యోతిబసు,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కార్మికులు సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జాతీయ కమిషన్ సభ్యులు వావా

నవతెలంగాణ-మిర్యాలగూడ

సఫారీ కార్మికులు కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సఫారీ కర్మ చారీస్ సొసైటీ జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి వావా కోరారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ సఫాయి కార్మికులతో సమావేశం నిర్వహించారు.



అంతకుముందు ఆయనను మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ కమిషనర్ పూర్ణచందర్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు పొందారా లేదా అడిగి తెలుసుకున్నారు సఫాయి కర్మ చారిస్ కోసం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సెక్యూరిటీ, కాగితాలు సంతకాలు లేకుండా బ్యాంకుల ద్వారా నేరుగా 15 లక్షల నుంచి 40 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయం అందిస్తుందని తెలిపారు. ఆయా రంగాలలో నైపుణ్యం పొందేందుకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని కార్మికుల పిల్లలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధితో పాటు ఉన్నత విద్యాభ్యాసాలు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందని చెప్పారు. సఫాయి కార్మికులుకు దళిత బంధు ఏ మేరకు వర్తింపు జరిగిందో తెలుసుకున్నారు. కార్మికులకు తప్పనిసరిగా మూడు జతల యూనిఫామ్స్ ఇవ్వాలని ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు జరపాలని వారికి అవసరమైన నూనె సబ్బులు బ్లౌజులు సకాలంలో ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందించే సౌకర్యాలపై కార్మికులకు వివరించి చైతన్య పరచాలన్నారు. అర్హులైన కార్మికులందరికీ రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ గిరింద్రనాథ్ జి, సోషల్ వెల్ఫేర్ ఈడి శ్రీనివాసు, ఆర్డిఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి అధికారులు పాల్గొన్నారు.

మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ సంక్షేమవసతి గృహాలుకేటాయింపు, నిర్మాణ సాధనకై త్వరలో కార్యాచరణ రూపొందిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుమట్టిపల్లి సైదులుఅన్నారు. సోమవారం మోతే మండలపరిధిలోని సిరికొండ గ్రామంలో నిర్వహించిన పార్టీ మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఈ మండలంలో అత్యధిక మంది వ్యవసాయ కార్మికులు, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అత్యధికంగా నివాసం ఉంటున్నారని తెలిపారు. మండలంలోని అనేక గ్రామాలలోవిద్యార్థులకుప్రభుత్వజూనియర్ కళాశాల లేకపోవడంతో ఖమ్మం,కోదాడ, సూర్యాపేట, మర్రిపెడ బంగ్లా, వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించాల్సినపరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మోతే మండల కేంద్రంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలైన ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు గురుకుల వంటి హాస్టళ్లను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. మండలంలో అనేక గ్రామాల్లోకి బస్సు పోయేందుకు అవకాశం ఉన్నదని,వెంటనే ఆర్టీసీ అధికారులు రూట్లను తనిఖీ చేసి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.మండలాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలో అఖిలపక్ష పార్టీలు, మేధావులు, ఉద్యమకారులు, సామాజిక కార్యకర్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు.పార్టీమండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి మలుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెరపోతయ్య, చర్లపల్లి మల్లయ్య, బూడిదలింగయ్య, సోమగాని మల్లయ్య, గుగులోతు కృష్ణ, దోసపాటి శ్రీను, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నష్టం కలిగించే స్టోన్ క్రషర్‌ప్లాంట్‌ను మూసివేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రైతులకు నష్టం కలిగించే విధంగా ఆత్మకూరు(ఎస్) మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన క్రషర్ ప్లాంట్‌ను వెంటనే మూసివేయాలని అఖిలపక్ష నాయకులు, బాధిత రైతులు డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాధితరైతులు, అఖిలపక్షనాయకులు మాట్లాడుతూ కెఎస్ఎన్ఆర్ స్టోన్‌క్రషర్‌తో పాటు చుట్టు పక్కల గ్రామాలలో పర్యావరణ కాలుష్యంతో ఇబ్బందు పడుతున్నామన్నారు. ఇళ్లకు సైతం బీటలు వారుతూ ప్రజలకు నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద గుట్టపైన క్రషర్‌మిల్లు బాంబుబ్లాస్టింగ్‌తో వందలాది ఎకరాల పంట భూములకు తీరని నష్టం వాటిల్లు తుందన్నారు.బ్లాస్టింగ్‌లతో రైతులు పంటపొలాల వైపు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఉందని ఆరోపించారు. వెంటనే కలెక్టర్ స్పందించి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్రషర్ మిల్లును శాశ్వతంగా మూసివేసి రైతాంగాన్ని, చుట్టూ పక్కల గ్రామాల ప్రజలను ఆదు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎస్) గ్రామ సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, అఖిలపక్ష నాయకులు కాకి కృపాకర్‌రెడ్డి, తంగెళ్ల పెద్దవీరారెడ్డి, గుణగంటి శ్రీను, చందా కృష్ణమూర్తి, పందిరి రాంగోపాల్‌రెడ్డి, బాధిత రైతులు పందిరిమాధవరెడ్డి, గిలకత్తులఎల్లయ్య, విసవరం రాంరెడ్డి,పందిరి కృష్ణారెడ్డి, పోరెండ్లరాజయ్య పాల్గొన్నారు.





కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మందుల సామేల్‌ను ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరికీ తాము అండగా ఉంటామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు, సోమవారం తిరుమలగిరి మున్సిపల్‌పరిధిలోని లక్ష్మీనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.తుంగతుర్తి నియోజకవర్గం నుండి ప్రజలు సామేలును 51 వేల పైచిలుకు అత్యధిక ఓట్లతో గెలిపించి అత్యధిక మెజార్టీని తెచ్చినందుకు తాము ఈ ప్రాంత ప్రజలకు ఎంతో రుణపడి ఉంటామని తెలిపారు.ఈ గెలుపు చారిత్రాత్మకమని ఇప్పటివరకు కూడా ఇంత మెజార్టీ ఏ పార్టీ ఎమ్మెల్యేకి రాలేదని తెలిపారు.ప్రజలంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన అవినీతి అక్రమాలపై ఎంతో కసిగా ఉండి పట్టుదలతో సామేలును గెలిపించారని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేసే బాధ్యత తమపై ఉందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు తుంగతుర్తి ఎమ్మెల్యేతో కలిసి ఈ నియోజకవర్గానికి కావాల్సిన సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్, నాయకులు పేరాల వీరేష్, జిమ్మిలాల్, సుంకరి జనార్ధన్, మూల అశోక్‌రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, యాదగిరి, ఫత్తేపురం సుధాకర్, ఎలిసోజు నవీన్ పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలి

- ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక విద్యానగర్ కాలనీలో ఒక్కరోజు సభ్యత్వాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు నివారిం చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ నాయకురాలు మమత,సత్యవతి,ఆశ, లింగమ్మ పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ కొత్త చట్టాన్ని వెనక్కు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని జయహో రథసారథి డ్రైవర్స్, క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యేలేటి వాసు డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు.అనంతరం కలెక్టర్ యస్.వెంకట్రావుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం ప్రకారం ప్రమాదాలు జరిగితే డ్రైవర్లకు పదేండ్లపాటు జైలుశిక్షతో పాటు రూ.7 లక్షల జరిమానా విధిస్తూ తీసుకున్న నిర్ణయం మోటారురంగ కార్మికులకు గుదిబండగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ చట్టం వల్ల మోటారు రంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. డ్రైవర్లకు వచ్చే జీతాలలో వారి కుటుంబాలను పోషించుకోవడమే కష్టంగా మారిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, ధనుంజయ్, లింగస్వామి, అంజి, షకీల్, వహీద్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలసిన పద్మశాలి యువజన సంఘం ప్రతినిధులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భూదాన్‌పోచంపల్లి పద్మశాలి యువజనసంఘం ప్రతినిధులు సోమవారం చేనేతజౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును హైదరాబాద్‌లోని తననివాసంలో కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సూరపల్లి రాము యుగంధర్ చేనేత రుణాలను మాఫీ చేయాలని, చేనేత త్రిఫ్ట్ పథకాన్ని కొనసాగిస్తూ చేనేత కార్మికులు అందరూ ఈ పథకాన్ని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పోచంపల్లి హండ్లూమ్ పార్క్ రాష్ట్రం ప్రభుత్వం కొనుగోలు చేసినప్పటికీ కార్మికులు ఉపాధి కల్పించే చర్యలు తీసుకోలేదు కాబట్టి కార్మికులకు హండ్లోం పార్క్‌లో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి, చేనేత భీమా వయస్సు నిమిత్తం లేకుండా వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారందరికీ అమలు చేయాలని, చేనేత ఇక్కత్ చీరలు మిల్లులు ప్రింటింగ్ చేయకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మిల్లులపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన మంత్రి చేనేత అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని , తాను పోచంపల్లిని సందర్శించి చేనేత కార్మికులను కలిసి స్వయంగా వారి సమస్యలు పూర్తిగా తెలుసుకొని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రుద్ర చందు, సహాయ కార్యదర్శి ఆటిపాముల దర్మెందర్, సంఘ సభ్యులు పెంట నవీన్ పాల్గొన్నారు.



అర్హులందరికి ఉజ్వల యోజన

- కలెక్టర్ ఎస్. వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని అర్హులందరికి ఉజ్వల యోజన కింద నూతన గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నామని కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు, గ్యాస్ ఏజెన్సిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద కొత్త గ్యాస్ కనెక్షన్స్ కొరకు గ్యాస్ ఏజెన్సీల ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.లబ్దిదారులు దరఖాస్తు వెంట ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జతపర్చాలని తెలిపారు.జిల్లా స్థాయి ఉజ్వల కనెక్షన్ కమిటీకి చైర్మెన్‌గా జిల్లా కలెక్టర్, నోడల్ అఫీసర్‌గా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన అంకుర్ అశోక్, సభ్యులుగా జిల్లా సివిల్ సప్లై అధికారి, హెచ్‌పీసీఎల్, బిపిసిఎల్ ప్రతినిధులుగా ఉంటారని తెలిపారు. గతంలో సూర్యాపేట జిల్లాలో ఉజ్వల పథకం కింద ఉచితంగా 56,011 గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చారని తెలిపారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద దేశంలో కొత్తగా 75 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిదన్నారు.ఈకార్యక్రమంలో డీఎస్ఓ మోహన్‌బాబు, డీటీ నాగలక్ష్మి, రాంరెడ్డి, రాజశేఖర్, విజయ శేఖర్,ఆయిల్ కంపెనీలు ఐటీసీ, హెచ్‌టీసీ, పాల్గొన్నారు.

'ఆదర్శ కమ్యూనిస్టు రామారావు'

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) నాయకులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు బహుదొడ్డి రామారావు ఆదర్శ కమ్యూనిస్టుగా మంచిపేరును సంపాదించుకున్నారని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.సోమవారం కొక్కిరేణిలో రామారావు 20వ వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రామారావు ఉమ్మడి హుజూర్‌నగర్ డివిజన్ రైతుసంఘం అధ్యక్షులుగా,కక్కిరేణి సింగిల్ విండో చైర్మెన్‌గా, గ్రామసర్పంచ్‌గా సుదీర్ఘకాలంగా సేవలందించారని కొనియాడారు. కమ్యూనిస్టు విలువల కోసం కడవరకు పనిచేసిన ఆదర్శ కమ్యూనిస్టు బహుదొడ్డి రామారావు అని చెప్పారు.ఆయన విద్యార్థి దశనుండే కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితుడై ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమం నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు.విజయవాడలో చదువుతున్న రోజుల్లోనే మధ్యలో చదువును వదిలేసి ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని గుర్తుచేశారు.మునగాల పరిగణాలో కొక్కిరేణి గ్రామం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలోనూ, జమీందారీ వ్యతిరేక పోరాటంలోనూ, బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలోనూ కార్యకర్తలకు అండదండలిచ్చి రక్షణ కల్పించిందని చెప్పారు. ఈ ప్రాంతంలో రామారావు పేద ప్రజల పక్షపాతిగా అజాతశత్రువుగా ప్రజల ఆధార అభిమానాలు పొందిన గొప్ప వ్యక్తిన్నారు.ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శ మన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్య లు దేవవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కోదాడ పట్టణ కార్యదర్శి మిట్టగణుపుల ముత్యాలు, మేళ్లచెర్వు మండలకార్యదర్శి వట్టేపు సైదులు, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు,మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, గ్రామ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంభయ్య, గల్లా సుధాకర్, ఇంటూరు హుస్సేన్, ములకలపల్లి సైదులు,డీవైఎఫ్ఐ నాయకులు వట్టెపు చిన్నసైదులు, ములకలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి పాల్గొన్నారు.



ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒకరోజు సభ్యత్వం భువనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ హాజరై మాట్లాడుతూ చట్టసభల్లో మహిళల వాటా సాధిద్దాం రాజకీయ కుట్రలను ఎదిరిద్దామన్నారు. పోరాటాల ద్వారా హక్కులు సాధించుకొని అన్ని రంగాల్లో ముందుకు వస్తుంటే ఏదో ఒక రకంగా మహిళలను అనేక రూపాలలో కులం, మతం పేరుతో అణగదొక్కడానికి ప్రభుత్వాలు ముందున్నాయని అన్నారు. వాటిని ఎదుర్కోవడానికి మహిళలు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ సాధిం చాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ఒకటి ఉచిత బస్సు ప్రయాణం సంతోషకర విషయం కానీ మారుమూల ప్రాంతాలైన పల్లెటూర్లలో ఉన్న మహిళలకు ఈ అవకాశం అందడం లేదు కనుక అన్ని గ్రామాల్లోకి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కల్లూరి నాగమణి, మందడి మంజుల, మాధవి, కరుణ, హారిక, పద్మ, పుష్పలత, లక్ష్మి, ధనమ్మ అంజలి, సునీత పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-చండూరు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ పల్లె కళ్యాణిఅధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని 11 మంది ఎంపీటీసీలకు, గాను, ఇందులో పుల్లెంల వెంపటిని స్థానం ఎన్నికలు జరగాల్సి ఉండగా, మిగతా 10 మందిలో 9మంది ఎం పీటీసీలు ఎంపీప పల్లె కళ్యాణిపై ఎం పేటీసీలు అసంతృప్తిగా ఉన్నారు. ఎం. పీపీ పల్లె కళ్యాణి నాలుగేళ్ల పదవీ కాలంలో మండల అభివృద్ధికి సహకారం అందించలేదంటూ ఎం. పీటీసీలు సమావేశానికి రావడం లేదని తెలిపారు. తాము గతంలో ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్వీకరించకుండా కోర్టుమెట్లు ఎక్కడాన్ని నిరసిస్తూ హాజరు కాలేదని వెల్లడించారు. దీంతో నేటికి సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. మండలంలోని 23 మంది సర్పంచ్లకుగాను 5 గురు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎం. పీడీఓ యాకూబానాయక్, తహశీల్దార్ రవీందర్రెడ్డి తోపాటు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల డాటా ఎంట్రీని సకాలంలో పూర్తి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో ప్రజలు చేసుకున్న దరఖాస్తుల ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని మండల స్పెషల్ అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దరఖాస్తులను ఈనెల 11వరకు డాటా ఎంట్రీ పూర్తి చేయాలని సలహాలు, సూచనలు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసీల్దార్ హరిబాబు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఈశ్వరమ్మ

నవతెలంగాణ-కట్టంగూర్

జనవరి 8 బీ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షులుగా కట్టంగూర్ కు చెందిన మేడి ఈశ్వరమ్మ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షురాలు గోపగోని మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఈశ్వరమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం,మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకమ్మ, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి,సుంకరబోయిన నర్సింహ్మలకు కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రదనోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంవో పాల్గొని ఎఫ్ఎల్ఎన్ గురించి మాట్లాడుతూ విద్యార్థులలో సామర్థ్యాలను, నైపుణ్యాలను పెంపొందించడం కోసం అలాగే కాంప్లెక్స్ సమావేశాల వలన అందరూ ఉపాధ్యాయులు తమ యొక్క బోధన అనుభవాలను పెంపొందించు కోవచ్చు అని ఏ ఎం ఓ రామచందర్ నాయక్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. నర్సింహ, మండల నోడల్ అధికారి కె. అంజి రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రదనోపాధ్యాయులు కె. కరుణాకర్ రెడ్డి, సిఆర్‌పిలు జయకాంత్, ప్రవల్లిక, జాన్ పాల్గొన్నారు.

దుప్పట్లు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ టౌన్

41రోజు దీక్షలు చేపట్టి ఇరుముడి కట్టుకొని శబరిమలైకి వెళుతున్న కనగల్ మండల అయ్యప్ప స్వాములకు సోమవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో జనయత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాములకు దుప్పట్లు పండ్లు, పంపిణీ చేశారు. ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు కంబాల శివ లీల, సమాచార హక్కుల సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బండమీది అంజయ్య, లక్ష్మి, పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం బహుదూర్‌పేటలో దుర్గమ్మగుడి నిర్మాణం కోసం బహుదూర్ పేటకు చెందిన ఎస్వీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ సారబుడ్ల వెంకటరెడ్డి హైదరాబాదులో సోమవారం తన నివాసం వద్ద కలిసిన బహదూర్ పేట గ్రామస్తులకు ,దుర్గమ్మ గుడి నిర్మాణనానికి (5,00116) ఐదు లక్షల నూట పదహారు రూపాయలు విరాళం అందజేశారు. సందర్భంగా గ్రామస్తులు ఎస్వీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నరసింహులు, గ్రామస్తులు వట్టిపల్లి సిద్ది మల్లయ్య, కూలసిద్ధులు, కుండే సంపత్, మహేందర్ ,ఎల్లయ్య గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ ఉద్యోగి వల్దాస్ వెంకన్న తండ్రి దశదినకర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, మేడి ఇద్దయ్య శ్రీకాంత్, ప్రేమానందం, ఒంటెపాక నాగయ్య, పాపయ్య సతీష్, మహేష్, సురేష్, హరీష్, రాజశేఖర్, యూసుఫ్, నరేష్ పాల్గొన్నారు.

సమానత్వంగా జీవించేలా చర్యలు తీసుకోవాలి

- బ్యాంకులు కీలకపాత్ర పోషించి రుణాలు అందించాలి
- సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి వవా



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్ నిషేధ చట్టం 2013, సఫాయి కర్మచారీలకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై కేంద్ర సానాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ కు సంబంధించి సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యుడు డాక్టర్ పిపి. వవా వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసి,అర్డి ఓ లు,మున్సిపల్ కమిషనర్‌లు, డిపిఓ, జడ్పి సిఈఓ, డిఈఓ, ఎస్సి కార్పొరేషన్, పోలీస్ అధికారులు, సఫాయి కర్మచారీల సంక్షే మం కోసం పాటుపడుతున్న పలు సంఘాల నాయకులు, ప్రతినిధులతో సమా వేశం నిర్వహించారు. సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి.వవా మాట్లాడుతూ రాజ్యాంగం పీఠిక లో పేర్కొన్న ప్రకారం సమానత్వంతో జీవించేలా సఫాయి కర్మ చారి లు సమాజం లో అందరి తో కలిసి జీవించేలా వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమాజం ఆరోగ్యంగా ఉండాలని కష్టప డే సఫాయి కర్మచారీలకు ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సాయం, బ్యాంకు రుణా లు,స్కాలర్ షిప్ లు, పక్కా గృహాలు,ఇతర సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. సఫాయి కర్మ చారి లను గుర్తించి వారికి శిభిరాన్ని నిర్వహించి వారికి వైద్య సేవలందించాలన్నారు. సఫాయి కర్మచారిలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, నైపుణ్యత కలిగిన మాస్టర్ శిక్షకులచే మేస్త్రీ,ఇతర నైపుణ్య శిక్షణా అందించి ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయాలని అన్నారు.జాతీయ సఫాయి కర్మచారి ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా బ్యాంక్ రుణాలు అందించేలా లీడ్ బ్యాంక్ మేనేజర్ తగు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు స్టేట్ బ్యాంకర్ కమిటీ ఆమోదం తో రుణాలు అందించాలని అన్నారు.ప్రతి నెల వారి కుటుంబాలకు 3000 స్టై ఫెండ్ స్కీమ్ సంస్థ ద్వారా అందించాలని,6 నెలల శిక్షణా నిర్వహించి సర్టిఫికెట్ జారీ చేయాలని అన్నారు.ఓబిసి.కమిషన్,మహిళా కమిషన్,ఎస్సి, ఎస్టి కమిషన్ లు దరఖాస్తులు స్వీకరించి బ్యాంక్ లకు పార్వార్డ్ చేస్తాయని అన్నారు.బ్యాంక్ లు కీలక పాత్ర పోషించి వారికి రుణ సదు పాయం మంజూరు చేసి క్యాటరింగ్,హెూటల్, టీ షాప్‌లు, ఐస్ క్రీం పార్లర్ యజమానులుగా రాణించేలా అవగాహన కలిగించి ఉన్నతికి పాటు పడాలని అన్నారు.లీడ్‌బ్యాంక్ మేనేజర్ అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.ప్రధాన మంత్రి ఆయుష్ మాన్ భవ ద్వారా 5 లక్షల ఇన్సూరెన్స్ స్కీమ్,సార్వత్రిక టీకా కార్యక్రమం లు ,ఆరోగ్య పథకాలు పక్కాగా అమలు చేయాలని అన్నారు.గుడిసె లలో ఉన్న వారికి పక్కా గృహాలు నిర్మాణం చేయాలని, సమాజంలో ఇతరులతో కలిసి సమానంగా జీవించేలా పథకాలు అమలు చేయాలని అన్నారు.ఎస్.సి.అభివృద్ధి శాఖ ద్వారా వారి కుటుంబాలకు స్కాలర్ షిప్‌లు, ఎస్సి కార్పొరేషన్ ద్వారా దళిత బంధు గురించి అడిగి తెలుసుకున్నారు. సఫాయి కర్మ చారి ల భద్రతకు వారికి కావలసిన రక్షణ కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జీతం పెంచడానికి చర్యలు తీసుకో వాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ సఫాయి కర్మచారుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో మాన్యువ ల్ స్కావెంజర్ లు ఎవరు లేరని,గత పది సంవత్సరాలుగా అత్యాచార కేసులు జిల్లాలో తగ్గు ముఖం పట్టాయని,ఆన్ని టాయిలెట్లు ట్విన్ పిట్ టాయిలెట్ గా మార్చినట్లు,మున్సిపాలిటీ ల్లో ఎఫ్ఎస్టిపి ప్లాంట్ ద్వారా మానవ వ్యర్థాలు శుభ్ర పరచి ఎరువుగా రూపాంతరం చెందింది మొక్కలకు ఉపయోగిస్తున్నట్లూ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఉదయం మిర్యాలగూడ లో కమిషన్ సభ్యులు వవా పర్యటించి సఫాయి కర్మ చారిలకు జీతాలు సక్రమంగా చెల్లిస్తున్నారా,వారి సంక్షేమ పథకాలు అమలు పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్సి, కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్, అర్డిఓలు, అధికారులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు డాక్టర్ వవాను కలెక్టర్ హరిచందన దాసరి, మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శప్రాయం

- జి.నాగమణి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



నవతెలంగాణ-నల్గొండటౌన్

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శప్రాయంఅని టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి అన్నారు. సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకుని ఎస్టిఎఫ్ఐ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా సోమవారం రామానందతీర్థ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో గల టి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ / జె సి బాలికల పాఠశాల, నిడమనూరు మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ యం. అరుణ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథులుగా టీఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్న హాజరయ్యారు. అనంతరం నాగమణి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితంలోఎన్నో ఒదుడుకులను, అవమానాలను ఎదుర్కొని తనభర్త జ్యోతి బాయి పూలే సహకారంతో విద్యను నేర్చుకొని భారత దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా అణగారిన వర్గాలకు, మహిళలకు విద్యను అందించిందని పేర్కొన్నారు. ఎంతోమంది తనకు అడ్డంకులు కల్పించిన మొక్కవోని దీక్షతో మహిళలకు విద్యాబోధన చేసిందన్నారు. అందుకే ఆమె జీవితం ఈనాటి మహిళలందరికీ ఆదర్శ ప్రాయమని తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సంఘంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి తన భర్తకు ఎంతో సహాయకారిగా ఉందని ఆమె జీవిత చరిత్రను ఈనాటి మహిళలందరూ తెలుసుకొని తన అడుగుజాడల్లో నడవాలని కోరారు. జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ని ఒడుదొడుగులు వచ్చినా ఎదుర్కొంటూ తమ విద్యను కొనసాగించి సమాజ మార్పుకు కారకులు కావాలని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మా ఉపాధ్యాయినిలను సన్మానించడం మాకు మరుపురాని రోజని ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నిడమనూరు మండల అధ్యక్షులు కొమరాజు సైదులు, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అంజయ్య, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయునిలు దివ్య, జ్యోతి, లావణ్య, మమత, రజిత, స్వప్న, శివాని తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుపార్టీ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-డిండి

నిండి మండలం శేషాయికుంట గ్రామంలో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ను మండల సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 నా ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందన్నారు. నాటి నుండి నేటి వరకు పేద ప్రజల కోసం నిరంతరం వారి సమస్యల పరిష్కారం కొరకై పోరాటాలు చేసింది ఎర్రజెండా. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో 4500 మంది వీరులను త్యాగం చేసి, లక్షలాది ఎకరాలు భూమిని పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎలిమినేటి హుస్సేన్, కడారి వెంకటయ్య, శాఖ కార్యదర్శి ఓర్స్ తిరుపతి, బోసు లచ్చయ్య,



వరికుప్పల నారయ్య, డేరంగుల చంద్రయ్య, ,వరికుప్పల చంద్రయ్య, వరికుప్పల అంజయ్య, డేరంగుల తిరుపతయ్య, బోసు ఇదమయ్య విష్ణు, గిరి, ఆంజనేయులు, వెంకటేష్, బాలయ్య, శేఖర్, రామస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

12లోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలి: కలెక్టర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజాపాలన కార్యక్రమంలో అభయ హస్తం గ్యారంటీ ల అమలుకు ప్రజల నుండి అందిన దరఖాస్తులను వేగవంతంగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు. సోమవారం నల్గొండ పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో నల్గొండ మున్సిపాలిటీ కి సంబందించి ప్రజా పాలన లో ప్రజల నుండి అందిన అభయ హస్తం గ్యారంటీ ల దరఖాస్తుల డేటా ఎంట్రీని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పరిశీలించారు. డేటా ఎంట్రీ జనవరి 12 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,మున్సిపల్ కమిషనర్ కంధుకూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన దోరేపల్లి శ్రవణ్ ఇటీవల కూలి పనికి వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలుకు గొడ్డలి తగిలి ఆపరేషన్ జరిగింది. సోమవారం బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచుపల్లి గంగాధర్ రావు బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం కింద రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం భవిష్యత్తులో ఏమైనా అవసరం ఉన్నా తాను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండాల సోమయ్య పాల్గొన్నారు.

మహిళా హక్కులకోసం సంఘటితంగా పోరాడాలి

నవతెలంగాణ-నకిరేకల్

మహిళలు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్ చెన్నబోయిన నాగమణి కోరారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో ఒకరోజు సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. జిల్లా కమిటీ సభ్యురాలు బహు రోజు ఇందిరా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. మారుమూల గ్రామాలకు సైతం బస్సులను నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుంకి మనెమ్మ, ప్రతినిధులు పన్నాల శశికళ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

మహిళా సంఘం సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) సభ్యత్వం సోమవారం నాడు చిట్యాల పట్టణంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ ప్రారంభించారు. చిట్యాల పట్టణంలోని పదో వార్డులో మహిళా సంఘం సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించిన ఆమె మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న అతిపెద్ద మహిళా సంఘం (ఐద్వా)అని అన్నారు. మహిళల హక్కులకోసం నిరంతరం పోరాడే ఈ సంఘంలో సభ్యులుగా మహిళలు అధిక సంఖ్యలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకురాలు పాల కావేరి, ప్రియాంక, పద్మ ,ఇందిరా, సులోచన, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

చైర్మెన్ తీరుకు నిరసనగా ధర్నా నిర్వహించిన సభ్యులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

గుండ్రంపల్లి వ్యవసాయ సహకార సంఘం సభ్యుల సమావేశం సోమవారం ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో దోర్నాల రామచంద్రయ్య కాంగ్రెస్ ,బొడిగ సైదులు సీపీఐ సభ్యులు కలిసి జమ ఖర్చుల వివరాలను, రైతుల జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా పెట్టినట్టుగా మాకు సంబంధం లేకుండా తన సొంత పార్టీ సభ్యులతో సంతకాలు చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకొని మేము చైర్మన్,సీఈఓ ని నిలదీయగా మాకు మెజార్టీ ఉంది మా ఇష్టం వచ్చినట్లు మేము చేసుకుంటాం అని మా మీద దురుసుగా ప్రవర్తించారు. అందుకు నిరసనగా మేము ధర్నా నిర్వహించి సమావేశం రద్దు చేయించామని తెలిపారు.

'ఎంపీఎల్ కంపెనీ విస్తరణ పనులు ఆపివేయాలి'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలో ఉన్న ఎంపీఎల్ కంపెనీ విస్తరణ పనులు ఆపివేయాలని చిట్యాల తహసిల్దార్ దశరథ నాయక్‌కు సోమవారం బైకాని నాగరాజు యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ కంపెనీతో వెలిమినేడు గ్రామం తో పాటు చుట్టుపక్కల ఉన్న పది గ్రామాలకు దుమ్ము ధూళి, వాయు, జల కాలుష్యంతో ప్రజలు జంతువులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని అందువలన ఈ యొక్క కంపెనీని ఇక్కడి నుండి దూర ప్రాంతాలకు తరలించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నల్లగంటి నరసింహారెడ్డి, దుర్గం లింగస్వామి ,బైకాని స్వామి, ఏర్పుల శ్రీశైలం, మల్లేష్, ఏర్పుల వంశీ, అంజయ్య పాల్గొన్నారు.

మౌలిక వసతుల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డ్ జంగాల కాలనీలో జరిగిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వెనుకబడిన జంగాల కాలనీవాసులతో మాట్లాడుతూ మౌలిక వసతులకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోనేటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం, శారాజిపేట గ్రామంలో మహిళా నాయకురాలు దూడల అనిత ఆధ్వర్యంలో, 2024 నూతన సంవత్సరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఈ క్యాలెండర్‌లో ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య ప్రచురించడం జరిగిందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు దూడల అనిత ,అరుణ, రజిత, రాములమ్మ, విజయ, నాగ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ పాటిల్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వారు దరఖాస్తులను స్వీకరించారు. రెవెన్యూ,ల్యాండ్ సర్వే,ఇతర శాఖలకు సంబందించిన సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కరానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు వారు సూచించారు. ఇప్పటి వరకు ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరితగతిన



పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

ఫైనల్లో గెలిచిన ఎంఎంఆర్ బీపీఈడి కాలేజ్

- డాక్టర్ సంజయ్ కుమార్ సాహూ



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న అంతర్ కళాశాలల క్రీడా పోటీలలో భాగంగా డాక్టర్ ఎంఎం ఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తంగడపల్లి, చౌటుప్పల్ క్రీడా మైదానంలో ఆదివారం జరిగిన మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ ఉదయం 8.30 గంటల సమయంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ వర్సెస్ డాక్టర్ ఎంఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తంగడపల్లి చౌటుప్పల్ తలపడ్డాయి.ఈ మ్యాచ్ లో డాక్టర్ ఎంఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తంగడపల్లి చౌటుప్పల్ 22 పరుగుల తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్లో అత్యుత్తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి ఎన్.సాయి వంశీ బ్యాటింగ్ లో 35 పరుగులు చేసి బౌలింగ్లో 1 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు. ఈరోజు మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో జరిగిన రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ వర్సెస్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ తలపడ్డాయి.ఈ మ్యాచ్లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ 13 పరుగుల తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్లో అత్యుత్తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి అర్జున్ బ్యాటింగ్లో 17 పరుగులు బౌలింగ్లో 1 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు.తదుపరి జరిగిన మూడో మ్యాచ్ రెండున్నర గంటలకు మొదలవగా డాక్టర్ మస్కు మధుసూదన్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తంగడపల్లి,చౌటుప్పల్ వర్సెస్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ తలపడ్డాయి.ఈ మ్యాచ్ లో మొదటిగా బ్యాటింగ్ చేసిన డాక్టర్ ఎం ఎం ఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తంగడపల్లి చౌటుప్పల్ 7 వికెట్స్ కోల్పోయి 91 రన్స్ చేసింది.యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ 92 పరుగుల లక్ష్యాన్ని చేరుకోవడంలో విఫలమై 60 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు.ఈ మ్యాచ్ లో డాక్టర్ ఎంఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ 31 పరుగులు తేడాతో ఘనవిజయం సాధించి ఛాంపియన్షిప్ గెలుచుకుంది.ఈ మ్యాచ్లో ఏ.నవీన్ మూడు ఓవర్లు బౌలింగ్ చేసి ఒక మేడిన్ తో 14 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసుకొని మాన్ అఫ్ ది మ్యాచ్ గెలుపొందాడు .ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ సిహెచ్ సుధాకర్ రెడ్డి గారు అసిస్టెంట్ కమిషనర్ ఐఆర్ఎస్ రిటైర్డ్, కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, హైదరాబాద్ మరియు ఫార్మర్ నేషనల్ వాలీబాల్ ప్లేయర్ పాల్గొన్నారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ ఎంఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తంగడ పల్లి చౌటుప్పల్ లో ఉన్న వసతులను చూసి యాజమాన్యం వారిని అభినందించారు. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు సెక్రటరీ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ (మెన్) మహాత్మా గాంధీ యూనివర్సిటీ & టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ మురళి గారు సెక్రెటరీ ఇంటర్ కాలేజీ టోర్నమెంట్ ఉమెన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ & టోర్నమెంట్ అబ్జర్వర్గా ఈ మ్యాచ్ నీ పర్యవేక్షించడానికి వచ్చి ఉన్నారు. డాక్టర్ ఎంఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తంగడ పల్లి చౌటుప్పల్ యాజమాన్యం విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి నగదు బహుమతి కింద మొదటి బహుమతి 5100 ద్వితీయ బహుమతి 3100 ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ కి 2100 ప్రకటించారు అదేవిధంగా ప్రతి మ్యాచ్ లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన క్రీడాకారుడికి 500 చొప్పున మేన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతి ఇచ్చారు. ఫైనల్ మ్యాచ్లో 4&6 కొట్టిన క్రీడాకారులకు డాక్టర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంపీడీ స్టూడెంట్స్ బహుమతులు ప్రధానం చేశారు. డాక్టర్ ఎంఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ పెసరు శ్రీనివాస్ రెడ్డి గారు, డాక్టర్ సత్యనారాయణ రాజు గారు అడ్వైజర్ డాక్టర్ ఎం ఎం ఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ & ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ కుమార్ సాహూ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దిలీప్ కుమార్, ఫ్యాకల్టీ మెంబర్స జె.ప్రసాద్ రావు, విజయరాణి ఎంపీడీ మరియు బీపీడీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం వైదొని వంపు గ్రామంలో సోమవారం శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు దేవరకొండ కొండమల్లేపల్లి ఎంపీపీలు నల్లగాసు జాన్ యాదవ్, రేఖా-శ్రీధర్ రెడ్డి,మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,మాజీ మార్కెట్ చైర్మన్ కృష్ణయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, స్థానిక సర్పంచ్ పాపమ్మ,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ దేవేందర్ నాయక్, భాస్కర్ రెడ్డి, ఇందిరా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, నల్లగాసు విజయ్ యాదవ్స,ర్పంచులు అంజయ్య,ఆంజనేయులు, యాదయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-డిండి

డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం మండల విద్యాధికారి శ్రీ సామ్య నాయక్, మండల నోడల్ ఆఫీసర్ అడపాల రాంరెడ్డి గారు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు పెంటావతి, శ్రీ వెంకట రెడ్డి సమక్షంలో పి ఆర్ టి యు టి ఎస్ 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ డిండి మండల అధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కంచి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు శివ ప్రసాద్ రెడ్డి, కృష్ణమూర్తి, రాజేందర్ రెడ్డి, భీష్మాచారి, అంజయ్య, కమ్రుద్దీన్, దస్రు, బాలస్వామి, హర్య, మధు, విఠల్, భద్రావతి, సారిక, అజీమా, విజయ కల్పన, బుజ్జి, రాణి, వరలక్ష్మి, రేణుక, సరోజ, రజిత, ధనలక్ష్మి, సరిత, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు పన్నాల రామచంద్రు సోమవారం అనారోగ్యం తో మృతి చెందారు. ఆయన భౌతికదేహానికి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జాల రమేష్, ఉట్కూరు సుజాత శ్రీను గారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు రామచంద్రు లేని లోటు తీరనిదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి వెంట సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులు పన్నాల పాపులు, పన్నాల చిన్న వెంకులు, పన్నాల సర్వయ్య, కడారి వెంకన్న, బెల్లి వీరయ్య మద్ది సత్తయ్య, కొమ్మానబోయిన అంజయ్య పాల్గొన్నారు.